




# విజయభాను








విశాఖపట్నం, గురువారం 05-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 22 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### దేశాభివృద్ధిలో
# ఉపగ్రహాలదే కీలకపాత్ర




- సామాన్యుడికి అందుబాటులో అంతరిక్ష సేవలు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభంలో
- ఉప-రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

న్యూఢిల్లీ : ఉప-రాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత నెల్లూరు జిల్లాలో వెంకయ్యనాయుడు తొలిసారిగా పర్యటిస్తున్నారు. బుధవారం శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రంలో పర్యటించిన ఆయన ఎంఆర్ కురూప్ ఆడిటోరియంలో ప్రపంచ అంతరిక్ష తరువాయి 2లో

# ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావులేదు



న్యూఢిల్లీ: ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావులేదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. కానీ, దురదృష్టవశాత్తు కేరళలో ఇది రాజకీయ హత్యాకాండలకు దారితీస్తుందని ఆరోపించారు. కేరళలో బీజేపీ కార్యకర్తలపై దాడులకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పాల్గొని యోగి ప్రసంగించారు. బీజేపీ కేరళ రాష్ట్ర శాఖ అధ్యక్షుడి కుమానమ్ రాజశేఖరన్‌తో కలిసి ఏడు కిలోమీటర్ల మేర సాగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ యాత్రతో సిపిఐ (ఎం) దుష్టపాలన గురించి ప్రజల్లో చైతన్యం వచ్చిందని, మద్దతుగా భారీ సంఖ్యలో బయటికి వస్తున్నారని యోగి అన్నారు. బీజేపీ కార్యకర్తల హత్యలను తరువాయి 2లో

### ప్రజల భాగస్వామ్యంతో విశాఖ జిల్లాను
# ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుతాం
### జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్




విశాఖపట్నం: జిల్లా ప్రజల భాగస్వామ్యంతో విశాఖ జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తీర్చి దిద్దుతామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మండల నోడల్ అధికారులు, ఎంపిడిఓలు, ఇఓ ఆర్‌డిలు, తహశీల్దార్‌లతో స్వచ్ఛ విశాఖపై ఒక రోజు వర్క్‌షాప్‌ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 మార్చి నెలాఖరు నాటికి జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు గాను ప్రణాళిక రూపొందించామని, జిల్లాలో రెండు లక్షల నలభై వేల మరుగుదొడ్లను నిర్మించవలసి ఉందన్నారు. అయితే 2018 ఫిబ్రవరి నెలాఖరు నాటికి లక్ష్యాలను పూర్తి చేయడానికి కృషి చేయాలని, ఇంకా మిగిలి ఉంటే మార్చి 31 లోపల పూర్తిచేయాలన్నారు. మొత్తం లక్ష్యాలను వీలైనంత వరకు వెంటనే ప్రారంభించాలని చివరిలో పని భారం తగ్గుతుందన్నారు. గ్రామస్తులను చైతన్యపరిచి అందరూ మరుగుదొడ్లు నిర్మించుకొనడానికి ముందు కొచ్చేలా చూడాలని అధికారులను కోరారు. నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు. కాల పరిమితికి లోబడి చేపట్టాల్సిన కార్యక్రమం గావున అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పని చేయుచున్న ప్రత ఉద్యోగి ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు వారి కార్యాలయ హెడ్‌క్వార్టర్స్‌లో ఉండి తీరాలన్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ, గ్రామాల్లో రాత్రి బస చేయాలని ఆనాడే గ్రామస్తుల సమస్యలు తెలుస్తాయని, అప్పుడు ప్రభుత్వ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయడానికి ఆస్కారముంటుందన్నారు. ప్రతీ ప్రభుత్వోద్యోగి తన శాఖకు సంబంధించిన విధులు నిర్వర్తించడంతోపాటు బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా రూపొందించుటకు తన వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పాత్ర చాలా కీలకమైనదని, అందరిని సమన్వయ పరుస్తూ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

కొంతమంది ప్రత్యేక అధికార్లు, నోడల్ అధికారులు గైర్హాజరు అవడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడమేగాక, వారిపై క్రమశిక్షణ చర్యలు తరువాయి 2లో

# సవాళ్లకు బెదరం...


- కఠిన నిర్ణయాలకు వెనుకాడం
- విమర్శలను సున్నితంగా తిప్పికొట్టారు
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెద్ద నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోదీ పెదవి విప్పారు. ఆర్థిక వ్యవస్థ మందగమనంపై వస్తున్న విమర్శలను దీటుగా తిప్పికొట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తమ ప్రభుత్వం చాలా చేస్తోందని చెప్పారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ నిర్ణయం సరైన దిశగా తీసుకున్న సరైన చర్యగా ఆయన అభివర్ణించారు. తాము కార్పొరేట్ నిబంధనలను పాటిస్తున్నామని కుండబద్ధలు కొట్టారు. ఐసీఎస్ఐ గోల్డెన్ జూబ్లీ ఇయర్ సందర్భంగా బుధవారం కంపెనీ సెక్రటరీల సమావేశంలో మోదీ మాట్లాడారు.


ఆర్థిక వ్యవస్థ దిగజారిందంటూ కొందరు చంకలు గుద్దుకుంటున్నారని, నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై ఆయన విరుచుకుపడ్డారు. జీడీపీ 5.7 శాతానికి తగ్గడం ఇది మొదటిసారి కాదని చెప్పారు. గత యూపీఏ హయాంలో ఎనిమిది సార్లు జీడీపీ 5.7 శాతం, అంతకంటే కూడా తగ్గిందని ఆయన గుర్తు చేసారు. జీడీపీ మందగమనంపై ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఆర్థిక వృద్ధిని పరుగులు తీయించడానికి చేయాల్సిందంతా చేస్తామని చెప్పారు. ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. నోట్ల రద్దు నిర్ణయం తర్వాత క్యాష్ టు జీడీపీ రేషియో 9 శాతం ఉందని, 2016 నవంబర్ 8కి ముందు అది 12 శాతంగా ఉన్నట్టు మోదీ చెప్పారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో తాము రికార్డు సృష్టించామని అన్నారు. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడానికి తమ ప్రభుత్వం వెనుకాడదని అన్నారు. దేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. నిజాయితీ కలిగిన పౌరుల ప్రయోజనాల పరిరక్షణకు ఎలాంటి ఢోకా లేదన్నారు. 'న్యూ ఇండియా' రూపకల్పనలో అవినీతికి ఎలాంటి తావూ లేకుండా చేస్తామని తరువాయి 2లో

# నోట్ల రద్దు అర్థం లేని చర్య
### మాజీ మంత్రి అరుణ్ శౌరీ



న్యూఢిల్లీ: నోట్ల రద్దు వ్యవహారంపై ఇప్పటికే కేంద్ర మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా హాట్ కామెంట్స్ చేయగా, తాజాగా ఈ జాబితాలో మరో మాజీ మంత్రి కూడా చేరారు. ఇదివరకటి ఎన్డీయే హయాంలో కేంద్రమంత్రిగా వ్యవహరించిన అరుణ్ శౌరి తాజాగా నోట్ల రద్దు అంశంపై ఘాటుగా స్పందించారు. అదొక అర్థం లేని చర్య అని శౌరి వ్యాఖ్యానించారు. ఒక టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ఈ బీజేపీ మాజీ నేత. నోట్ల రద్దుతో దేశ ఆర్థిక వ్యవస్థ మందగించిందని శౌరి అన్నారు. గతంలో ఈయన ప్రపంచ బ్యాంకులో పని చేశారు. ఆర్థిక వేత్తగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి ఈయన. ప్లానింగ్ కమిషన్‌కు తరువాయి 2లో

### దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించటమే
# గాంధీ ధర్మం
#### గీతం 'వర్సిటీలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్



సాగర్‌నగర్: దేశం పట్ల, సమాజం పట్ల ప్రజలు బాధ్యతతో వ్యవహరించటమే గాంధి ధర్మాన్ని ఆచరించటం కింద వస్తుందని ముఖ్యంగా మాతృభూమిని, మాతృభాషను, దేశ సంస్కృతి మూలాలను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైన ఉందని అదే గాంధి మార్గం కూడా అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు పేర్కొన్నారు. గీతం తరువాయి 2లో






## టేకిట్ ఈజీ



మళ్ళీ మీ అభిమాన హీరో దగ్గరకి వెళ్ళొచ్చినట్టున్నావ్... !?

### మారకపోతే..
# మారిపోతారు

- ఇంటింటికీ తెలుగుదేశంపై చర్చ
- పలు నియోజక వర్గాల్లో పనితీరుపై అసంతృప్తి
- నేతలకు సీఎం బాబు హెచ్చరిక






అమరావతి : ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం సక్రమంగా జరగని నియోజకవర్గంలో కొత్త నాయకత్వాన్ని చూస్తారంటూ ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నేతలను గట్టిగా హెచ్చరించారు. తన నివాసం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం అమలవుతున్న తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా నేతలతో చర్చించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపైనా ఇందులో ప్రధానంగా చర్చ తరువాయి 2లో

### మృతిని కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి

# ఆర్థిక సహాయం



గాజువాక: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జీవీయంసీ 62వ వార్డు దయాళ్ నగర్ ప్రాంతానికి చెందిన బంతిన లలిత మృతిచెందినది. అయితే బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రూ. లక్ష చెక్కును స్థానిక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వార్డు తెదేపా అధ్యక్షులు వియ్యపు కొండబాబు చేతుల మీదుగా అందజేసారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వియ్యపు కొండబాబులు ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెదేపా పాలనలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని అన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గంధం శ్రీనివాసరావు, కె.సోమునాయుడు, చౌదరి ప్రసాదు, దొడ్డిరమణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వ్యక్తిగత గోప్యత హక్కుపై సమావేశం

## కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ రాక

విశాఖపట్నం : 'సమాచార హక్కు ... 12 ఏళు విజయాలు ... వ్యక్తిగత గోప్యత హక్కు' అంశంపై పబ్లిక్ ఫోరం, హెల్ప్ టు హెల్ప్ పౌండేషన్, సమాలోచన సంస్థల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నంలోని రామాటాకీస్ ఎదురుగా ఉన్న విశాఖ హేపీ ఫంక్షన్ హాలులో సమావేశం జరుగుతుందని పబ్లిక్ ఫోరం కో-ఆర్డినేటర్ కాంద్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

సమావేశానికి ముఖ్యఅతిధిగా కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు (న్యూ ఢిల్లీ) హాజరవుతారు. కార్యక్రమానికి సమాచార హక్కు కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థులంతా హాజరుకావచ్చని ఆయన తెలిపారు. వివరాలకు 9247166511 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. వ్యక్తిగత సమాచారంపై ఇటీవల వెలువడిన సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత, అక్టోబర్ 12 నాటికి అమల్లోకి వచ్చి 12 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) తీరుతెన్నులు, విజయాలు తదితర అంశలపై ప్రధానంగా సమావేశంలో చర్చ జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో ఆయన కోరారు. ఆర్టీఐ చట్టం కింద సమాచారం కోరుతూ దాఖలయ్యే దరఖాస్తులను మెజార్టీశాతం అధికారులు చట్టంలోని సెక్షన్ 8(1) (జె) కింద తిరస్కరిచడం ఇప్పటికే ఎక్కువైందని, ఇప్పుడు గోప్యత హక్కు కూడా తోడయిందంటే కొంతమంది అధికారులు దాన్నో శక్తిమంతమైన కవచంలా వాడుకునే ప్రమాదం ఉందని, దీనిని వ్యతిరేకించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అన్ని జిల్లాల్లో పర్యటించి నివేదిక అందజేస్తాం

గుంటూరు: వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చాలన్న అంశంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ గుంటూరులోని జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించి వినతి పత్రాలను కమిషన్‌కు అందజే శారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్ సామాజిక, ఆర్థిక, సంస్కృతులను క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక అందించనుందని కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ పేర్కొన్నారు. అభిప్రాయ సేకరణ అనంతరం విలేకరులతో మాట్లా డారు. సత్యపాల్ కమిటీ ఇప్పటికే ప్రభుత్వానికి అధ్యయనం చేసిన నివేదికను అందజేసిందని, కమిషన్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయన నివేదికను అందజేస్తామన్నారు. ఇప్పటికే కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పర్యటించి నివేదికను రూపొం దించామని, మిగిలిన జిల్లాలను త్వరలో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. అధ్యయనం, నివేదిక తర్వాత కేంద్ర సామాజిక న్యాయశాఖ, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ తుదిగా పార్లమెంట్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గిరిజను లకు అన్యాయం జరగకుండా కమిషన్ అందరికీ ఆమోదయోగ్య మైన నిర్ణయం తీసుకుంటుందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.

# జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాయుడు బాబ్జి



అమలాపురం : తూర్పు గోదావరి జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా అమలాపురం పట్టణానికి చెందిన రాయుడు బాబ్జి నియమితులయ్యారు. బాబ్జి గతంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షునిగా సేవలందించారు. జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులుగా కూడా బాబ్జి పని చేస్తున్నారు. ఈ సందర్భంగా బాబ్జి బుధవారం నాడు అమలాపురంలో విలేఖర్లతో మాట్లాడుతూ యువతను, నందమూరి అభిమానులను సమీకరించి తెలుగుదేశం పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తెలుగుదేశం పార్టీకి తను చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవినిచ్చిందనందుకు ధన్యవాదాలు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా తెదేపాకు కార్యకర్తగా సేవలందిస్తున్నానని చెప్పారు. 2019 ఎన్నికల్లో కూడా తెదేపా గెలుపు కోసం కార్యకర్తలతో కలిసి పని చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఉప ఉపముఖ్యమంత్రి, హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావులకు బాబ్జి కృతజ్ఞతలు తెలియజేసారు. బాబ్జీ తెలుగుయువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులు కావడం పట్ల రాష్ట్ర తెదేపా కార్యదర్శి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, వైస్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, పట్టణ తెదేపా అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, రాజమండ్రి సిటీ వైడ్ నందమూరి ఫాన్స్ అధ్యక్షులు గొర్రెల రమణ తదితరులు అభినందనలు తెలిపారు. కోనసీమ నందమూరి అభిమాన సంఘాల అధ్యక్షులు ఆవుపాటి వేణుగోపాల్, గౌరవాధ్యక్షులు ముదునూరి శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, జిల్లా ఎన్టీఆర్ ఫాన్స్ ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి శివనాయుడు, కార్యదర్శి గుబ్బల శ్రీను, అమలాపురం పట్టణ ఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షులు వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు బాబ్జీ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### జిల్లా తెలుగుయువత కార్యదర్శిగా


# మహ్మద్ ఆరిఫ్‌ఆలీ



పెద్దాపురం : తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యదర్శిగా పట్టణానికి చెందిన మహ్మద్ ఆరిఫ్‌ఆలీని ఎంపికచేసారు. ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2005నుండి 2015వరకు జిల్లా తెలుగుయువత కమిటీలకు ప్రాతినిధ్యం వహించానని ఎన్‌టిఆర్ ట్రస్టు కోఆర్డినేటర్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసానని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉత్తమ కోఆర్డినేటర్‌గా అవార్డును తీసుకున్నానని ఆయన అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసిన నన్ను గుర్తించి జిల్లా తెలుగుయువత కార్యదర్శిగా ఎంపికచేయడం చాలా ఆనందకరమన్నారు. పదవికి ఎంపిక చేసిన హెూంమంత్రి చినరాజప్పకు ఛైర్మన్ రాజాసూరిబాబురాజుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొడ్డు బంగారుబాబు, మాజీ వైస్‌ఛైర్మన్ త్సలికి సత్యభాస్కరావు, గోకిన ప్రభాకరరావు, బిక్కిన సాయి, యాళ్ళ వీరబాబు, నాళం సూరిబాబు, పరదేశి, మార్ని శివ, ఎం.ఎల్.ఆలీ బ్రదర్స్, తదితరులు ఆయనను అభినందించారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు చర్యలు

## మంత్రి నారాయణ స్పష్టీకరణ



నెల్లూరు : జిల్లాలోని పురపాలక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు, కొత్తగా తరగతి గదులు నిర్మించేందుకు సామాజిక బాధ్యత నిధులు(సీఎస్ఆర్ ఫండ్) వినియోగించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సూచించారు. స్థానిక గోమతినగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గుత్తేదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వసతులు, ఇతర అవసరాలపై చర్చించారు.

పాఠశాలల్లో అదనపు గదుల విషయమై ఏఏ పాఠశాలలకు ఎన్ని గదులు కావాలి అనే విషయమై అక్కడికక్కడే వివరాలు సేకరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో మొత్తం 66 పాఠశాలలు, 2 జిల్లా పరిషత్తు పాఠశాలలు, రెండు ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన కుర్చీలు, బల్లలు, బ్లాక్ బోర్డులు, ల్యాబ్‌లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలతో పాటు అవసరమైన 77 తరగతి గదులను నిర్మించే బాధ్యతను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించామన్నారు. ఇవన్నీ పూర్తిచేయడానికి దాదాపు రూ.6.5 కోట్లు ఖర్చవుతుందని మంత్రి తెలిపారు.

మౌలిక వసతుల ఏర్పాటుకు నెల రోజులు గడువు విధించారు. తరగతుల నిర్మాణం 2018 జనవరి 1లోపుగా నిర్మించాలని ఆదేశించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు, తెదేపా నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆదేశమే శిరోధార్యం : మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో పుట్టి పెరిగిన మమకారంతో నెల్లూరు నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా చేస్తున్నానని, అంతేతప్ప ఎన్నికల్లో పోటీ చేయాలనే తలంపుతోకాదని మంత్రి తెలిపారు. తాను ఏ పనిచేసినా నిశితంగా పరిశీలించి లోతుగా అధ్యయనం చేయడం అలవాటని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే ఏదైనా నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తిరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఆ కోణంలోనే నెల్లూరు-1, నెల్లూరు-2 నియోజకవర్గాల్లో తిరుగుతున్నానని, నెల్లూరు నగరంలో పోటీ చేస్తానన్నది ప్రచారం మాత్రమేనని తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

## దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించటమే గాంధీ ధర్మం

విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు 85వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా 21వ శతాబ్దిలో గాంధి ఆలోచనల ప్రాధాన్యత గ్రంధాన్ని శాసనసభ స్పీకర్ బుధవారం ఆవిష్కరించి, ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తయినా నేటికి దేశంలోని 60 శాతం మంది ప్రజలు మరుగుదొడ్డి వసతి లేకుండా గడపటం విచారకరమన్నారు. స్వచ్ఛభారత్ ద్వారానే గాంధి కోరుకున్న స్వేచ్ఛాభారత్ సిద్ధిస్తుందని డాక్టర్ శివప్రసాద్‌రావు అభిప్రాయపడ్డారు. దేశ జనాభా పెరుగుదలను ఒకప్పుడు సమస్యగా పరిగణించేవారని నేడు జనాభాను మానవ వనరులుగా పరిగణిస్తూ వాటి అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలలో, ప్రజలలో అంకితభావం ఉంటే భారతదేశం ప్రపంచంలోనే అగ్రదేశంగా చిరకాలం నిలుస్తుందని పేర్కొన్నారు. గీతం ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు దేశం గర్వించదగ్గ విద్యావేత్త అని అలాగే స్వర్గీయ ఎన్‌టిఆర్ అంతరంగిక సలహాదారుగా ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు వెనుక ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు చేసిన సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు.

విశాఖ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కె.హరిబాబు మాట్లాడుతూ గాంధి ఆలోచనలకు కార్యరూపం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలతో పాటు పేద ప్రజల సామాజిక జీవనానికి భద్రత కల్పించే అంత్యోదయ పథకం, ముద్ర రుణాలు ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు గాంధి తత్వాన్ని లోతుగా అర్థం చేసుకుని ప్రస్తుత తరానికి తన రచన వ్యాసంగం ద్వారా మార్గదర్శకం చేయడం అభినందనీయమన్నారు.

గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు మార్గదర్శకంలో గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా గాంధి ఆలోచనలను, మార్గాన్ని భవిష్య తరాలకు సహితం అందించే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు.

గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు మాట్లాడుతూ గాంధి మహాత్ముని విగ్రహాలకు, మ్యూజియంలకు పరిమితం చేయరాదని గాంధి మార్గాన్ని అనుసరించటం వల్ల కలిగే ప్రయోజనాలను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ గాంధి తత్వాన్ని, ఆలోచనలను విద్యార్థులలో స్ఫూర్తిదాయకంగా నింపే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు ప్రత్యేకంగా హాజరై ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావును ఆంధ్ర విశ్వవిద్యాలయం విశిష్ట ప్రొఫెసర్‌గా నియమిస్తూ తీసుకున్న ఉత్తర్వుల ప్రతిని అందజేశారు.

కార్యక్రమంలో బీహార్ సెంట్రల్ విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జనక్ పాండే, గాంధి స్మృతి కేంద్రం మాజీ డైరక్టర్ డాక్టర్ సవితాసింగ్, గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ రోశిట్టా జోసఫ్, గీతం ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ఉపగ్రహాలదే కీలకపాత్ర

వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ... అంతరిక్ష సేవలు సామాన్యుడికి అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఉపగ్రహాల ద్వారా దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే అంతరిక్ష ప్రయోగాల్లో మనమే ముందున్నామని... శ్రీహరికోట నుంచి విదేశాలకు చెందిన ఎన్నో ఉపగ్రహాలను నింగిలోకి పంపిన ఘనత మనసొంతమని కొనియాడారు. విశాఖలో వచ్చిన హుద్‌హుద్ తుపాను, సునామీ తదితర విపత్కర సమయాల్లో ఉపగ్రహాలు అందించిన సమాచారంతో ముందస్తు చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించామన్నారు.

దేశంలోని యువత వారసత్వ సంపదపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదగాలని కోరారు. తాను వీధిబడిలో చదివి ఉపరాష్ట్రపతి వరకు ఎదిగానని అన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ మోజులో పడి మాతృభాషను మరచిపోతున్నారని వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. అంతరిక్ష పరిశోధన పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్... ఆయన తర్వాత సతీష్ ధావన్ తదితరుల కాలంలో భారత్ ఎన్నో అంతరిక్ష పరిశోధనలు చేసిందని వివరించారు. శ్రీహరికోట నుంచి ఇస్రో అతి తక్కువ ఖర్చుతో మామ్‌ను నింగిలోకి పంపి విజయవంతం చేసిందన్నారు. చంద్రయాన్-1 ప్రయోగం ద్వారా చందమామపై నీళ్లు ఉన్నాయని గుర్తించామన్నారు. ఆ తర్వాత వెంకయ్యనాయుడు షార్‌లోని ముఖ్య విభాగాలను సందర్శించారు. ఆయన వెంట గవర్నర్ నరసింహన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఇస్రో అధిపతి కిరణ్‌కుమార్, డైరెక్టర్ కున్హి కృష్ణన్, ఎంపీ వర్రపసాద్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, ఎమ్యెల్యే సంజీవయ్య ఉన్నారు.

## మారకపోతే.. మారిపోతారు

జరిగింది. పలు నియోజకవర్గాల్లో సక్రమంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం అమలు కాకపోవడంపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరుచుకోకపోతే రాజకీయ భవిష్యత్తు ఉండదని ఇన్‌ఛార్జులను గట్టిగా హెచ్చరించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం జరుగుతున్న తీరుపై గ్రేడింగ్ నిర్వహించానన్న చంద్రబాబు.. దాదాపు 20 నియజకవర్గాలు సీ, డీ గ్రేడింగ్‌లో ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులు పనితీరు మెరుగుపరుచుకోకపోతే అక్కడ కొత్త ముఖాలు చూస్తారని తేల్చిచెప్పారు.

ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణం, ద్వంద్వ పించన్లు వంటి ఫిర్యాదులు చర్చకు వచ్చాయి. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇంటికి రూ.80వేలు మాత్రమే నిధులు మంజూరయ్యాని, దీనిపై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందనే ప్రస్తావన చర్చకు వచ్చింది. త్వరితగతిన మిగిలిన మొత్తం కూడా మంజూరయ్యేలా చర్యలు తీసుకుందామని సీఎం అన్నారు. అలాగే రేషన్ దుకాణాల్లో చక్కెర, కిరోసిన్ అందకపోవడం వంటివి ప్రస్తావనకు రాగా.. దీనికి ప్రత్యామ్నాయాన్ని చూసి ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి అన్నట్లు సమాచారం.

## ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు తావులేదు

నిరసిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ సొంత జిల్లా కన్నూరులో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా మంగళవారం జన రక్ష యాత్రను ప్రారంభించారు. పదిహేను రోజులపాటు కేరళ వ్యాప్తంగా సాగే ఈ యాత్ర అక్టోబరు 17 న తిరువనంతపురంలో ముగుస్తుంది. ఈ యాత్రలో పలువురు కేంద్ర మంత్రులు కూడా పాల్గొనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం కేరళకు విచ్చేసిన అమిత్ షా గురువారం కన్నూరులో జరిగే ర్యాలీలో పాల్గొంటారు. కేరళలో తమ కార్యకర్తలపై సీపీఎం దాడులకు నిరసనగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో పాదయాత్ర చేపడతామని బీజేపీ అధ్యక్షుడు ప్రకటించారు. కమ్యూనిస్టుల దాడుల్లో ఇప్పటి వరకు కేరళలో 120 మంది భాజపా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోగా, ఒక్క కన్నూరు జిల్లా నుంచే 84 మంది ఉన్నారని ఆరోపించారు. ఇందులో కేరళ సీఎం సొంత పట్టణంలోనే గతేడాది నుంచి 14 మంది హత్యకు గురయ్యారని పేర్కొన్నారు.

## నోట్ల రద్దు అర్థం లేని చర్య

కన్సల్టెంట్‌గా పని చేసిన నేపథ్యం ఉంది. దాదాపు ఏడాది కిందట మోడీ తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం దుష్పరిణామాలు ఇప్పుడు ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. నోట్ల రద్దు ఆత్మహత్యతో సమానం అన్నారు. నోట్ల రద్దును సమర్థించుకునేందుకు మోడీ ప్రభుత్వం చాలా వాదనలు చేసిందని, అయితే అవన్నీ వీగిపోయాయని అన్నారు. అలాగే జీఎస్టీని అమల్లోకి తీసుకువచ్చిన తీరుపై కూడా శౌరి ధ్వజమెత్తారు. జీఎస్టీ అమలు దేశానికి స్వతంత్రం రావడంతో సమానమని మోడీ సర్కారు ఊదరగొట్టిందని, అయితే అమల్లోకి వచ్చిన అతి తక్కువ వ్యవధిలోనే ఆ విధానంలో మోడీ సర్కారు బోలెడన్ని మార్పు చేర్పులు చేసిందని శౌరి గుర్తు చేశారు. ఈ విధంగా ఈ మాజీ కమలనాథుడు మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తూర్పారబట్టారు. గతంలో కూడా మోడీ తీరుపై పలుసార్లు ధ్వజమెత్తారు అరుణ్ శౌరి. ఆ సమయంలో భారతీయ జనతా పార్టీ ఆయనతో తమకు సంబంధం లేదని ప్రకటించింది. అరుణ్ శౌరి బీజేపీలో లేరు.. అని రెండేళ్ల కిందటే కమలం పార్టీ ఒక ప్రకటన చేసింది.

### ప్రజల భాగస్వామ్యంతో విశాఖ జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుతాం

తీసుకుంటానని, వెంటనే ఫైలు సర్క్యులేట్ చేయాల్సిందిగా సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సృజన, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రవిపట్టన్ శెట్టి, ట్రైనీ కలెక్టర్ మిషా సింగ్, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సిఇఓ జయప్రకాష్, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సవాళ్లకు బెదరం...

తెలిపారు. గత మూడేళ్లలో 1500 రోడ్లు నిర్మించామని, ప్రతిచోటా నిర్మాణ పనులను వేగవంతం చేశామన్నారు. 2,600 కిలోమీటర్ల మేర రైల్వే లైన్లను పొడిగించామని చెప్పారు.

# 39వవార్డులో అన్నసంతర్పణ కార్యక్రమం

మాధవధార : శరన్నవరాత్రుల సందర్భంగా 39వవార్డు మాధవధారలో గల కనకదుర్గా ఆటోస్టాండ్‌లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త సనపల చంద్రమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వ్యాపారంలో ఉండే ఆటో డ్రైవర్లకు ఆధ్యాత్మిక సేవ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గా ఆటోస్టాండ్ నిర్వాహకులు శ్రీనువాసరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.


అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చంద్రమౌళి

# పూడిమడకలో ఇంటింటికీ వైఎస్ఆర్ కుటుంబం



అచ్యుతాపురం: మండలంలోని మత్స్యకార గ్రామమైన పూడిమడకలో వైఎస్ఆర్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు ఆధ్వర్యంలో బూత్ కమిటీ కన్వీనర్‌లతో ఇంటింటికీ వైఎస్ఆర్ కుటుంబం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఇంటింటికీ తిరిగి నవరత్నాల పతకాల గురించి ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంపినీ చేసారు. వైఎస్ఆర్ కుటుంబంలో చేరేందుకు పార్టీ ఇచ్చిన 91210 ఫోన్ నెంబర్‌కు కుటుంబ సభ్యులతో మిస్స్‌డ్‌కాల్ ఇప్పించి పార్టీ సభ్యత్వాలు అందించారు. గ్రామంలో ఇంటింటికీ వైఎస్ఆర్ కుటుంబానికి విసేష స్పందన లబిస్తుందని వైకాపా నాయకులు చోడిపల్లి అప్పారావు అన్నారు. చంద్రబాబు హామీలు నమ్మి మోసపోయామని అలాగే ఎపిఐఐసి పైపులైను, హుద్‌హుద్ ఇల్లుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు చెబుతున్నారని వైకాపా నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి గ్రామ పార్టీ అద్యక్షులు మేరుగు అప్పలనాయుడు, వార్డ్ మెంబర్ మేరుగు అప్పలరాజు, బూత్ కమిటీ సభ్యులు చోడిపల్లి పెంటయ్య, బూత్ కమిటీ కన్వీనర్లు ఎరిపల్లి ముత్యాలు, మేరుగు నాగూర్‌రాజు, సూరాడ రాజమౌళి, కొవిరి మహేశ్, రేవిడి చిన్నారావు, వాసుపల్లి ఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.

వేల్పుడి కృష్ణన్ ఆధ్వర్యంలో

# సింహగిరిపై 160 నిత్యకల్యాణాలు



సింహాచలం : సింహగిరిపై వేల్పుడి కృష్ణన్ కించిత్ కారం సంస్థ నిర్వాహకులు ఆధ్వర్యంలో బుధవారం 160 నిత్య కల్యాణాలు జరిగాయి. కించిత్ కారం సంస్థ నిర్వాహకులు వేల్పుడి కృష్ణన్ దంపతులు అధ్వ ర్యంలో మంగళవారం 2000 మంది వైదిక కుటుం బాలు సింహాచలం చేరుకున్నాయి. విశ్రాంత ప్రధాన అర్చకస్వాములు మోర్తా సీతారామచార్యులు, ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్ అధ్వర్యంలో స్వామి వారి నిత్యకల్యాణ మండపంలో మొత్తం160 నిత్య కల్యాణాలు జరిగాయి. మొదటగా విశ్వక్షేణ ఆరాధ నతో కల్యాణం మొదలైందనిమోర్తా సీతారామ చార్యులు తెలుగులో వేదమంత్రాలను వెళుక్కుడి కృష్ణన్ తమిళంలో మంత్రాలను తర్జుమాచేసారు. కల్యా ణం అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వాచనం పలికారు. సహాయ కార్యనిర్వహణాధికారి ఎంవికె ఆచార్యులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, సింహగిరీశుని చిత్రపటంలో పాటు తీర్ధప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా గరుడసేవ కార్యక్రమమును అర్చక స్వాములు భక్తుల వీనుల విందుగా నిర్వహించటంజరిగింది. సాయంత్రం పెరుమాళ్ళు ఉభయదేవేరులతో తిరువీధి ఉత్సవంలో స్వామీ దర్శనం ఇచ్చారు

# ఏపీ మత్స్యకార కాంగ్రెస్ అధ్యక్షునిగా తాతారావు



విశాఖపట్నం: ఏపీ మత్స్యకార కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షునిగా కంటుముచ్చు తాతారావు నియమించబడ్డారు. కంటుముచ్చు తాతారావును అధ్యక్షునిగా నియమిస్తూ ఆల్ ఇండియా మత్స్యకార కాంగ్రెస్ ఛైర్మన్ టి.ఎన్.ప్రతాపన్ ఉత్తర్వులు జారీ చేశారు. జగదాంబ దరి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు తాతారావుకు నియామక పత్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీలో ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందన్నారు.

తాతారావు కాంగ్రెస్‌పార్టీలో గత నలభై సంవత్సరాలుగా వివిధ హోదాల్లో సేవలు చేస్తున్నారన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ మత్స్యకార కాంగ్రెస్ అధ్యక్షునిగా తాతారావుని నియమించడం అభినందనీయమన్నారు. కంటుముచ్చు తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం 'వర్సిటీలో ఖాదీ ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం



సాగర్‌నగర్ : గాంధీ స్మృతి వారోత్సవాలలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఆధ్వర్యంలో ఏర్పాటయిన ఖాదీ ఉత్పత్తులు, హస్త కళల ప్రదర్శనను బుధవారం రాష్ట్ర శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కె.హరిబాబుతో కలిసి ఆయన ప్రదర్శనలోని పలు విభాగాలను సందర్శించారు.

కోటనందూరుకు చెందిన స్వరాజ్య సంఘ్ ప్రదర్శనలో ఉంచిన ఖద్దరు వస్త్రాలను వారు కొనుగోలు చేశారు. శ్రీకాకుళం జిల్లా కర్మల్‌పేట చేనేత వస్త్రాలను స్థానిక ఆనందపురంలోని మదర్‌ఎర్త్ ఆర్గానిక్స్ కుటీర పరిశ్రమ తయారు చేసిన ఆయుర్వేద ఔషధాలు, శిల్పారామం చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తులు, నర్సాపురం హస్త కళలు, తూర్పుగోదావరి, విజయనగరం, విశాఖపట్నంకు చెందిన పలు వురు గ్రామీణ కళాకారుల ఆహార ఉత్పత్తులు, దుస్తులను ఈ ప్రదర్శనలో ఉంచారు. గీతం విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులు విశాల్‌రాజ్, ప్రవీణ్ బెస్తా ప్రపంచంలోని 300 దేశాలకు చెందిన నాణేలను ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా ఉంచారు.

గీతం విద్యార్థులు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన 'మేక్ ఎ డిఫరెన్స్' సంస్థ రూపొందించిన పూల కుండీలు, హస్తకళలను అతిధులు అభినం దించారు. కార్యక్రమంలో గీతం విశ్వవిద్యా లయం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణా రావు, వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద రావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ డాక్టర్ రోజెట్టా జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు 'భారత్ కో జానో' క్విజ్ పోటీలు

విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వ ర్యంలో ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ద్వారకానగర్ దరి శ్రీ కృష్ణ విద్యామందిరంలో విద్యార్థుల కొరకు భారత్ కో జానో క్విజ్ పోటీలను విశాఖ జిల్లాస్థాయిలో నిర్వహించు చున్నామని భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర స్థాయి కార్యవర్గసభ్యులు ఎం.వి.రాజశేఖర్ పత్రికాప్రకటనలో తెలిపారు. క్విజ్ పోటీలలో 6, 7, 8 తరగతుల విద్యార్థులను జూనియర్లుగాను, 9, 10 వ తరగతుల విద్యార్థులను సీనియర్లుగా పరిగణించబడతారు. క్విజ్ పోటీలలో ప్రభుత్వానికి సంబంధించిన జివిఎంసి పాఠశాలల జెడ్పీ పాఠశాలల మరియు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు ఎవరైనా పాల్గొనవచ్చును. ఈ క్విజ్ పోటీలకు ప్రవేశం ఉచితం. పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం అంద జేయడమే కాకుండా విజేతలకు పోటీలు నిర్వహించిన రోజునే నగరానికి చెందిన ప్రముఖుల చేతులమీదుగా బహూమతులు అందజేయబడతాయి.

జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని పొందినవారు బి.వి.పి. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారు. నగర పాల్గొనదలచినవారు 9వ తేదీ లోపుగా అక్కయ్యపాలెం, 80 అడుగుల రోడ్డుకు ఎదురుగా గల వాగ్దేవి టాలెంట్ స్కూల్‌నందు ప్రవేశపత్రాన్ని పూరించి అదే పాఠశాలలో అందజేయవలెను. మరిన్ని వివరముల కొరకు 9246622563, 9848885186నందు సంప్రదించవలెను.

# ఇంటింటికీ సర్వే నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి భన్వర్‌లాల్




విశాఖపట్నం: ఓటర్ల నమోదుకు సంబంధించి ఇంటింటికి సర్వే చేసి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ సమ్మరి రివిజన్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ అక్టోబర్ 4వతేదీన డ్రాఫ్ట్ పబ్లికేషన్, అక్టోబర్ 13న ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పుఒప్పులు ఏమైనా ఉంటే అవి సరిచేయాలని అక్టోబరు 18న ఫైనల్ పబ్లికేషన్ వేయాలన్నారు. నవంబరు 1న డ్రాఫ్ట్ పబ్లికేషన్, 1 నవంబరు నుండి 25 నవంబరు లోపల క్లెయిమ్స్, అబ్జక్షన్స్ ఉంటే ఫైల్ చేయాలన్నారు. 7 నవంబరు, 14 నవంబరు తేదీలలో గ్రామ సభ, లోకల్ బాడి, ఆర్‌డబ్ల్యూఏ సమావేశాలలో ఎలక్టోరల్ రోల్స్‌పై తెలియజేయాలన్నారు. నవంబరు 12,19 తేదీలలో పొలిటికల్ పార్టీలు, బూత్ లెవెల్ ఏజెంట్లతో స్పెషల్ క్యాంపైన్ నిర్వహించి క్లయిమ్స్, అబ్జక్షన్‌లను స్వీకరిం చాలన్నారు.

డిసెంబర్ 10వతేదీన క్లయిమ్స్, అబ్జక్షన్‌లను క్లియర్ చేయాలన్నారు. డిసెంబర్ 25 నాటికి డేటా బేస్‌లో ఫొటోలను, సప్లమెంటరీ లిస్టును అప్‌డేట్ చేయాలన్నారు. 2018 జనవరి 5న ఎలక్టోరల్ రోల్స్‌కు సంబంధించి ఫైనల్ పబ్లికేషన్ ప్రచురిం చాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, ట్రైనీ కలెక్టర్ మిషాసింగ్, ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు పాల్గొన్నారు.

# హరినామస్మరణతో మార్మోగిన సింహాద్రి

సింహాచలం : హరినామస్మరణతో సింహగిరి తడిసి ముద్ద యింది. ప్రధానంగా చెన్నై నుండి 60 బస్సుల్లో వైదిక కుటుంబాలు, ఉత్తరాంధ్ర జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు సింహాద్రినాధుని దర్శించేందుకు తరలివచ్చారు. సింహగిరిపై భజన బృందాలు, గరిడలు, కోడెదూడలను వెంట బెట్టుకుని భక్తులు భారీగా సింహాచలం తరలివచ్చారు. తెల్లవారు జామునే పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో మెట్లమార్గంలో సింహాగిరికి చేరుకున్నారు. కేశఖండనశాలలో తలనీలాలు సమర్పించి గంగధారలో స్నానాలు చేసి సింహాచలేశు ని దర్శనం చేసుకున్నారు. అంతకు ముందు భక్తులు కొండదిగువ అటవీ ప్రాంతంలో వున్న భైరవస్వామిని, అడివివరం గ్రామదేవత పైడితల్లమ్మని దర్శించుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు తెలిపారు.



# అన్నదానం మహా అదృష్టం

పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: అన్నదానం మహా అదృష్టం అని ద్రోణంరాజు అన్నారు. 31వ వార్డు రైల్వే న్యూకాలనీలో లైటింగ్ అండ్ డెకరేటర్స్ ఓనర్స్, వర్కర్స్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అన్ని దానాల్లోకన్నా అన్నదానం మిన్న అని అన్నారు. అధ్యాత్మిక కార్య క్రమాల సందర్భంగా ఇటు వంటి అన్న దానాలు నగరంలో ప్రతిరోజు ఎదోఒకచోట జరుగు తుందని అన్నారు. ఉత్సవాల్లో అన్నదానం చేయడం వలన తద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరుగు తుందని చెప్పారు. ప్రతిధనవంతుడు అన్నదానాలు చేయడానికి ప్రయత్నిం చాలని కోరారు. సేవాలు చేయడంతో జీవితానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు దువ్వి కాళీప్రసాద్, దుంపా గురూజీ రెడ్డి, బీశెట్టి శేఖర్, పాండరంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు మూడు వేల మందికి అన్నదానం చేయడం జరిగింది.

# 14 ఏళ్ల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రెసిడెంట్ వి.మురళీ

నర్సీపట్నం : స్థానిక కళాప్రియదర్శిని మహిళా నవనిర్మాణ సమితి కార్యాలయం నందు బాలల హక్కుల ప్రజాధ్వని జిల్లా స్థా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గన్న జిల్లా ప్రెసిడెంట్ వి.మురళీ మాట్లాడుతూ విద్యాపరంగా లెక్కలు, సొమ్ములు పక్కదారి పడుతున్నాయని సర్వశిక్షా అభియాన్ పరిధిలోని(ఎస్ఎస్ఎ) వద్ద ఉన్న జాబితాలకు ప్రజా సాధికార సర్వేకు పొంతన లేదన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచిత నిర్భంధ విద్య అందించాలని లక్ష్యం ఉన్నా విశాఖజిల్లాలో సర్వేలో గుర్తించిన వారు 92,282 పాఠశాలల్లో చేరినవారు 65,724 మిగిలిన 26,558 మంది పిల్లలు ఏమైనట్లు ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఇలాంటి సర్వేల పట్ల ఉపయోగం లేదని చిత్తశుద్ధితో చేయాలని వివరించారు. కార్యదర్శి గెడ్డం విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలల మౌలిక వసతులకు 500కోట్లు ఈ ఆర్ధిక సంవత్సరం విడుదల అయినా ఇంత వరకు పనులు ప్రారంభించలేదన్నారు.

తాగునీరు, మరుగుదొడ్లు, బాలికలకు ప్యాడ్స్, కాస్మోటిక్స్ అందుబాటులో లేవన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, చిన్న పిల్లలపై అత్యాచారంలు, పౌష్టికాహార లోపం జరుగుతున్నాయని, వీటిపై ఆర్‌డిఒ, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చి వీటిపై అవగాహన సదస్సులు ఏర్పాటుకు బాలల హక్కుల ప్రజాధ్వని భవిష్యత్‌లో కార్యక్రమాలు చేపడు తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్, అప్పారావుమాస్టారు, నవనిర్మాణ సమితి కోఆర్డినేటర్ రమణమ్మ పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆయుధ వ్యాపారం

అమెరికాలోని ఆయుధ వ్యాపారంపై అధ్యయనం చేయటం కోసం ఓ సామాజికవేత్త వెళ్లినప్పుడు అక్కడి ఆయుధ తయారీ కంపెనీలు చెప్పిన మాటలు గమనించదగినవి. మేం తయారు చేస్తున్న తుపాకులు అమ్ముడు పోవాలంటే ప్రపంచంలో ఎక్కడో ఒక చోట యుద్ధాన్నిప్రేరేపిస్తాం, ఆయుధాలు అమ్ముకుంటాం అని వారు నిస్సిగ్గుగా చెప్పుకున్నారు. ఈ ఆయుధ వ్యాపారం వల్ల ప్రపంచ దేశాలు ఎలా యుద్ధభూములుగా, శ్మశానాలుగా మారాయో చరిత్ర చెబుతూనే ఉన్నది. అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరిగిన నరమేధంతో ఆ దేశమే కాదు, ప్రపంచమంతా ఉలిక్కిపడింది. కొన్నేళ్లుగా ఉగ్ర దాడులతో ప్రపంచమంతా వణికిపోతున్న తరుణంలో లాస్‌వెగాస్ మారణహోమం దాన్ని మరింత రెట్టింపు చేసింది. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద దాడిగా పేర్కొంటున్న ఈ ఘటనలో 58మంది తుపాకీ గుండ్లకు బలయ్యారు. 515మంది క్షతగాత్రులయ్యారు. అందులో కొందరు తీవ్ర గాయాలతో మృత్యువుతో పోరాడుతున్నారు. ఇలాంటి దాడులు అమెరికాకు కొత్తకాదు. గతంలోనూ ఇదే తీరు దాడులు జరిగాయి. ఓర్లాండో, కనెక్టికట్, అరోరా, కొలరాడో, అలబామా, వర్జీనియా, కిలీన్ తదితర ఘటనల్లో అనేకమంది మరణించారు. ప్రధానంగా పర్యాటక స్థలాలు, ప్రార్థనా మందిరాలు, స్కూళ్లు, నైట్ క్లబ్బులు లక్ష్యం గా గతంలోనూ దాడులు జరిగాయి. అయితే ఇంత పెద్ద సంఖ్యలో చనిపోవటం అమెరికాలో ఇదే మొదటిసారి. రెండేళ్ల క్రితం ప్యారిస్‌లో సంగీత కచేరీపై జరిగిన దాడిలో 129 మంది చనిపోగా, 350మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇలాంటి దాడి జరిగినప్పుడల్లా నేరస్థుడికి ఉగ్రవాద మూలాలున్నాయా అనే సందేహం వెలిబుచ్చడం, ఉగ్రవాద మూకలకు ఈ భూతలంపై చోటు లేకుండా చేస్తామని ప్రకటించటం పాలక ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. దాడికి పాల్పడింది ఉన్మాది మాత్రమేనని, ఉగ్రవాద మూలాలు లేవని తేలితే అదొక కాకతాళీయ ఘటనగా చూపి చేతులు దులుపుకోవటం పాలకులకు పరిపాటి అయ్యింది. ఇలాంటి దాడుల కు మూలాలెక్కడున్నాయో తెలుసుకుని, ఇలాంటి నరమేధాలకు తావులేని సురక్షిత సమాజా న్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వాల పరమావధిగా మారాలి. కానీ ఇది అగ్రరాజ్యం అమెరికాలో ఇసుమంతైనా లేకపోవటమే ఈ తాజా విషాదానికి మూలకారణంగా చెప్పక తప్పదు. ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా మారిన ఐఎస్, జీహాదీల మారణహోమాలు అటుంచితే, అమెరికాను పట్టిపీడిస్తున్నది మాత్రం తుపాకీ సం స్కృతి. ప్రపంచంలో మరెక్కడాలేని విధంగా తుపాకుల తయారీ ఓ పరిశ్రమగా, లాభాలు తెచ్చిపెట్టే సులువైన వ్యాపారంగా అమెరికాలోనే ఉన్న ది. అమెరికా జనాభా సుమారు ముప్ఫై రెండున్నర కోట్లు అయితే అక్కడ ప్రజల వద్ద ఉన్న తుపాకుల సంఖ్య 31 కోట్లు. అమెరికాలో ఏటా పదిలక్షల తుపాకులు తయారవుతున్నట్లు అక్కడి వ్యాపార వర్గాలే చెబుతున్నాయి. ప్రతి వందమందిలో 89 మంది దగ్గర తుపాకులున్నాయి. ప్రపంచంలో మరే దేశంలో లేని విధంగా అమెరికాలో తుపాకు లు అందరికీ అందుబాటులో ఉండటమే ఈ గన్ కల్చర్‌కు మూలకారణం. అమెరికాలో 1965 నుం చి వివిధ యుద్ధాల్లో మరణించిన వారి సంఖ్య కం టే తుపాకుల సంస్కృతికి బలయిన వారి సంఖ్యే అధికమని గణాంకాలు చెబుతున్నాయి. చారిత్రకం గా చూస్తే, అమెరికా అంటేనే వలస దేశం. స్థానిక రెడ్ ఇండియన్లను నిర్వాసితులను చేస్తూ పాదుకొన్న అమెరికాలో వలసవాదులు తమ స్వీయ రక్షణకోసం తుపాకులను కలిగి ఉండటం ఒక సామాజిక అవసరంగా భావించారు. తుపాకులను వ్యక్తిగతంగా కలిగి ఉండే విధంగా చట్టాలు రూపొందించుకున్నారు. సామాజికంగా చూస్తే, ఈ తుపాకులు అన్నివర్గాల దగ్గర ఉన్నట్టు కనిపిస్తున్నా, ఒక వర్గం వారి దగ్గరే ఎక్కువగా ఉన్నాయి. సామాజిక ఉద్రిక్తతలకు తోడు ఆయుధ వ్యాపారుల విచ్చలవిడితనం కూడా అమెరికా సమాజానికి పెనుముప్పుగా మారింది. ఆయుధాల తయారీదారులు ప్రతి సంవత్సరం 88వేల కోట్ల ఆదాయం ఆర్జిస్తున్నారంటే అక్కడ ఆయుధ వ్యాపారం ఎంతగా సాగుతున్నదో తెలుస్తున్నది. లాస్ వెగాస్‌లో సంగీత కచేరీపై జరిగిన దాడి జరిగిన తీరు గమనించదగినది. హంతకుడు సమీపంలోని ఓ హోటల్‌లో 320 అడుగుల ఎత్తులోని 32వ అంతస్తునుంచి కాల్పులకు తెగబడ్డాడు. 365మీటర్ల దూరంలోని సందర్శకులపై గుళ్లవర్షం కురిపించాడు. అంటే అతడు వాడింది సాధారణ తుపాకీ కాదు. ఆటోమెటిక్ మిషిన్‌గన్ అయితేనే అంత దూరంలోని జన సమూహం మీద గుండ్ల వర్షం కురిపించగలడు. సాధారణ వ్యక్తి చేతుల్లోకి ఆటోమెటిక్ ఆయుధాలు అలవోకగా చేరుతున్నాయంటేనే డొల్లతనాన్ని అర్థం చేసు కోవచ్చు.

## మైమరపించిన... మరాఠీ, కన్నడ ప్రదర్శనలు

### 'రసజ్ఞ' జాతీయ నాటకోత్సవాలకు భారీ జన సందోహం



విశాఖపట్నం: రంగస్థలం ప్రేక్షక నాడి పట్టుకుంది. కళాభారతిలో జరుగుతున్న'రసజ్ఞ' ముడవ వార్షిక జాతీయ నాటకోత్సవం-2017 మూడో రోజైన బుధవారం మీ లడాచి మైనా తుమాచీ (మరాఠీ), షరీఫా (కన్నడ) భాషా నాటికలు ప్రేక్షకుల్ని మైమరపించాయి. భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ,ఆంధ్ర విశ్వకళాపరిషత్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖల సౌజన్యంతో 'రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ' వ్యవస్థాపక అధ్యక్షుడు, ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ వేమలి త్రినాథ రావు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవాల మూడో రోజు ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా ఆదాయపన్నుల శాఖ ప్రిన్స్‌పల్ కమిషనర్ బీజీ రెడ్డి హాజరై, గౌరవ అతిథులు ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యులు పీవీఎన్ మాధవ్, లోక్ సత్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, బెంగళూరు విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ ఆచార్యులు డాక్టర్ నగేష్ వి. బెట్టకోటఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ వేమలి త్రినాథ రావు లతో లాంఛనంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తొలి ప్రదర్శన 'మీ లడాచి మైనా తుమాచి' తర్వాత నాటకరంగాభివృద్ధికి నిరుపమానమైన సేవలందిస్తున్న బెంగళూరు విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ ఆచార్యులు డాక్టర్ నగేష్ వి. బెట్టకోటెకు అతిథులుల చేతుల మీదుగా 'రసజ్ఞ' జీవన సాఫల్య పురస్కారం-2017 ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య వైభవంగా జరిగింది. జాతీయ నాటకోత్సవాల నాణ్యతకు, ఠీవికి తగ్గట్టు పి. రాజేంద్ర ప్రసాద్ తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో అద్భుత వ్యాఖ్యానాలు సభాసదుల మెప్పు పొందాయి.

'మీ లడాచి మైనా తుమాచి' (మరాఠీ): ప్రఖ్యాత మరాఠీ రచయిత దత్తరామ్ మారుతీ మిరాస్‌దార్ కలం నుంచి జాలువారిన సుప్రసిద్ధ నాటిక 'మీ లడాచి మైనా తుమాచి' యూనివర్శిటీ ఆఫ్ ముంబాయి అకాడెమీ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగేష్ బన్సోద్ దర్శకత్వంలో ముంబాయి కళాకారులు రసవత్తరంగా ప్రదర్శించి ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు.

జానపద తమాషా శైలిలో ఆద్యంతం నవ్వులు పూయించిన ఈ నాటిక 16 మంది పురుషులు, ఏడుగురు స్త్రీలు వెరసి 25మంది కళాకారుల 'సంయక్' బృందం గంట నిడివిలో చక్కగా ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందించింది. ఇతివృత్తంలోకి వెళితే... రాజప్రాసాదంలో పనిచేసే మైనా, షోకాజీ దంపతుల చిత్ర విచిత్ర ధోరణులను విశ్లేషిస్తుంది. మొగుడూ పెళ్లాలిద్దరూ దుబారా ఖర్చులకు అలవాటు సమస్తం పోగొట్టుకుంటారు. ఆనక ఊరినిండా తలకు మించిన అప్పుల్లో మునిగిపోతారు. వాటిని తీర్చలేక ఉపాయం పన్ని తన భర్త చనిపోయాడని భార్య, భార్య చనిపోయాడానిక భర్త రాజుకు తెలీకుండా రాణీని, రాణికి తెలీకుండా రాజును టోకరా తినిపిస్తారు.సంగతి గ్రహించిన రాజు, రాణి ఇంతకీ వీళ్లిద్దరిలో ఎవరు చనిపోయారో? నిజాన్ని నిగ్గు తేల్చానుకుంటారు. చివరికి ఇద్దరూ బతికే ఉన్నారని వాళ్లు నాటకం ఆడారని తేలుతుంది. ఈ నాటకం సమాజంలో మేకవన్నె పులి వంటి కొందరి సహజ లక్షణాన్ని బట్టబయలు చసింది. అశుతోష్ వఘ్మారే సమకూర్చిన నేపథ్య సంగీతం, సందర్భానుసారమైన గీతాలాపనలు , హర్షల్ రాణే వెలుతురు నిర్వహణ, సంధ్యా సాల్వే సమకూర్చిన వస్త్రాలంకరణ, ఉలేష్ ఖండారే సమకూర్చిన ఆహార్యం బావున్నాయి.

'షరీఫా' (కన్నడ): కన్నడ ముస్లిం కుటుంబంలో పుట్టి హిందూ మత సారాన్ని ఔపోసన పట్టి గొప్ప తాత్వికుడిగా, సంస్కర్తగా ఎదిగి నీతి పద్యాలు రచించిన మొట్టమొదటి ముస్లిం కవి శిషునాల షరీఫా (1819-1889) జీవిత చరిత్రను ఆధారంగా మంజునాథ్ ఈ నాటకం రూపొందించారు. హిందుత్వం, ముస్లిం తత్వం రెంటినీ కలపాలని కలలుకనే హజరేషా ఖాద్రీ హైందవ సిద్ధాంతాలననుసరించి 'లింగ దీక్ష'లు ఇస్తూ ఉండేవాడు. ఆయన శిష్యుడైన ఇమామ్ తన కొడుకు షరీషాకు రామాయణం, మహాభారత కథలు చెబుతూ పెంచుతాడు. హిందూ ధర్మాలపట్ల ఆకర్షితుడైన షరీఫా గురు గోవింద భట్ల అనే ఆధ్యాత్మిక వేత్త అనుచరుడిగా ఇతర బ్రాహ్మణ పిల్లలతో కలసిమెలసి తిరుగుతాడు. అతడు కారణ జన్ముడని గురు గోవింద భట్ట గ్రహిస్తాడు. గోవింద భట్టను షరీఫా దైవంతో సమానంగా గౌరవిస్తాడు. బ్రాహ్మణులంతా ఎదురు తిరిగిన ఒక సంఘటనలో షరీఫాకు యజ్ఞోపవీతం (జంధ్యం) ధరింపజేసి బ్రాహ్మణత్వాన్ని గురువు ఆపాదిస్తాడు.ఆ తర్వాత పెళ్లి, సంసారం, ఈతిబాధలు, భార్య, కుమార్తెల వియోగం, ఆనక వైరాగ్యం, కటిక పేదరికం..పరిస్థితులు బిక్షాటనకు దారితీసినా స్థిరంగా ఉంటాడు. భగవంతుడిలో లీనమయ్యాక హిందూ, ముస్లిం పద్ధతుల్లో అంత్య క్రియలు నిర్వహించి, నిర్మించిన సమాధిని ఇప్పటికీ హిందూ, ముస్లిం భక్తులు తండోపతండాలుగా దర్శించుకుంటారు.



## సమకవి సమయం

### 'వితేక్షణ'

వితేక్షణ ఉంటే... ఉంటే;
విజయం నీదే... నీదేరా!
మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా!
మత్తులోన పడితే గమ్మత్తు గచితౌదూరా!
ముందు... ముందుకొస్తున్నాయి
పెద్ద పరీక్షలు
వేకువజామున లేచి చదువుకొమ్మురా!
అలా అన్నానని కంఠస్తా చెయికురా!
పరిజ్ఞానముతో చదువుకొమ్మురా!
లేకుంటే ఫస్టుక్లాస్ వాడివల్లా!
థర్డ్ క్లాస్ అయ్యేవురా! ...॥వితేక్షణ॥
చెట్టు కొమ్మపై ఆవలిఒడ్డున ఉండి
కొమ్మను నరకకురా!
క్రిందపడి అంగవైకల్యుడు వౌదువురా!
ముందుకు దూసుకుపొమ్మని
శ్రీశ్రీ అన్నాడని ముందుకు పోకురా!
వెనుకై పోకుండా ఉండమని ...॥వితేక్షణ॥
మల్ల యుద్ధములో జరాసంధుడి తోడలు
విరిచిన బీమునకు అవి వ్యతిరేక చేయిమని
సూచనలు శ్రీ కృష్ణుడు ఎందుకిచ్చాడు
అలా చేస్తే జరాసంధుజ మరణిస్తాడని
గురువుల సూచనలు పాటిస్తే విజయం తథ్యమని ...॥వితేక్షణ॥
వితేక్షణ ఉంటే;
కురుక్షేత్ర సంగ్రామము జరిగేనా!
నిండు సభలో ద్రౌపతిని వస్త్రాభరణ
చేసే వాళ్లా కౌరవులు
వితేక్షణ ఉంటే;
అభలలపై యాసైడ్ దాడులు చేసేవాళ్లా!
ఉరిశిక్షలకు బలియైయేవాళ్లా! ...॥వితేక్షణ॥

...కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం : 7702977293

## పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : పూర్ణిమ రా.11.59; ఉత్తరాభాద్ర రా.9.34; ఉ.వ.7.10ల 8.46.

గురువారం 05-10-2017

**మేషం** : ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందర పాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **వృషభం** : దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. **మిథునం** : మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసు కుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరిం తగా శ్రమించవలసి ఉంటుంది. **ధనుస్సు** : బంధుమిత్రులతో విందు వినో దాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కా రం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది. **మకరం** : వ్యవహారానుకూలత, నూతన కార్యాములకు శ్రీకారం చుడతారు. ధైర్యంగా ముందుకు వెళతారు. నూతన పరిచయాలు వలన లాభం కలుగును. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. **కుంభం** : వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు, మీ మాట లెక్కచేయకుండుట, శరీర అలసట, అధిక ధనవ్యయాలు, వృత్తి వ్యాపారాలు అనుకూలించిననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును. **మీనం** :యశోభూషణ ప్రాప్తి, నూతన పరిచయాలు లాభించును. శుభమూలక ధనవ్యయం, విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి, ధైర్యంతో కూడిన పనులు చేస్తారు.

## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

### సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తిం చునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్ఠి పర్వ



దినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్ఠిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మ ణ్యేశ్వ రునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడం వల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శు ద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబం ధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భాగ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వధించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫు టమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్ఠి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్ఠి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్ఠి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



విజయనగరం: సీజనల్ వ్యాధులు, కీటక జనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆయన విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా తగ్గుముఖం పట్టిందని, అక్కడక్కడ డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ఆస్పత్రులలో సకాలంలో వైద్యమందించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరిన డెంగ్యూ రోగులను గుర్తించి ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అన్ని జిల్లాలకు నోడల్ అధికారులను నియ మించామని చెప్పారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో వ్యాధుల నివా రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో అతిగా తాగునీటిని నిల్వ చేయడం వలన వ్యాధులు పెరుగు తున్నాయన్నారు. అవసరమైన మేరకు తాగునీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. వ్యాధులు సోకకుండా చేయవలసిన, చేయకూడని, పనులపై ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. 21లక్షలదోమ తెరలు రావలసి ఉండగా 7లక్షలు వచ్చాయని, వాటిని గిరిజన ప్రాంతాల్లో పంపిణీ చేస్తామన్నారు. ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా అవసరమైన మందులను స్థానికంగా సమకూర్చుకోవాలని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య శిబిరాలు పథకంలో వైద్యసేవలు అందిస్తున్న ప్రైవేటు ఆస్పత్రుల సమన్వయంతో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ సుజాత మాట్లాడుతూ జిల్లాల్లో పెద్దఎత్తున పారిశుద్య పనులు చేపట్టాలని తెలిపారు. ఏంటీ లార్వా ఆపరేషన్లు కొనసాగించాలని సూచించారు. అన్ని జిల్లాలకు సీనియర్ అధికారు లను నోడల్ అధికారులుగా నియమించామని తెలిపారు. నోడల్ అధి కారులు జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులతో వ్యాధుల నివారణకు సమావేశాన్ని నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.సి.పద్మజ, డిసిహెచ్ఎస్ డా.జి.ఉషశ్రీ,ఎన్టీఆర్వైద్యసేవ కోఆర్డినేటర్ డా.సాయిరాం పాల్గొన్నారు.



### మంచినీటి బావికి రక్షణ గోడగా

## నందలు అమర్చిన సంఘం



వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలోని యాతవీధిలో ప్రమాదభరితంగా మారిన మంచినీటి నేల బావికి నందలు అమర్చి రక్షణ గోడ ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన హెల్పి హెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఇంత వరకు బావికి గోడలేకపోవడంతో నీరు తోడుకు నేందుకు కూడా మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేవారు. ప్రమాద భరి తంగా మారిన నేల బావి వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందోనని భయపడుతుండే వారు. దీనిని గమనించిన సంఘం సభ్యులు బుధవారం బావికి నందలు అమర్చి గోడ కల్పించారు. ఇకపై ఏ విధమైన భయాందోళనకు అవకాశం లేదని సుమారు 5 అడుగుల ఎత్తు వరకు నందలు వేసినట్లు సంఘం సభ్యులు జె.హరిబాబు, డి.ఎ.ఎం. నాయుడు, డి.కె.రాజ్, పి.శ్రీను, సత్తి బాబు, కె.అప్పలరాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అధికారుల పాత్రపై అవగాహన



జక్కు నర్సింహమూర్తి

నర్సీపట్నం : సమాచార హక్కు చట్టం వినియోగదారుల అధికారుల పాత్ర అనే అంశంపై విశాఖపట్నం హ్యాపిహాల్‌లో ఉత్తరాంధ్ర కన్వీనర్ కాండ్రేగుల వెంకటరమణ ఆధ్వ ర్యంలో ఈ నెల 5న సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమా వేశానికి జిల్లాలో అన్ని మండ లాల నుంచి మేధావులు, సభ్యులు హాజరు కావాలని సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు జక్కు నర్సింహ మూర్తి ఒక ప్రకటనలో కోరారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఈ సమా వేశంకు ముఖ్య అతిధులుగా కేంద్ర సమాచార కమిషన్(ఢిల్లీ మడభూషి శ్రీధర్ హాజరు కాను న్నట్లు తెలిపారు. కేంద్ర కమిషన్‌తో చట్టంపై ముఖాముఖి కార్యక్రమం అనంతరం చట్టంలో కొన్ని సెక్షన్లపై సందేహాలు విశదీకరిస్తారని కావున జిల్లాలో అందరూ హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు ఆయన కోరారు.

## రైతులకు రాయితీపై గడ్డి విత్తనాలు పంపిణీ



పశువైద్యాధికారిని భవ్య ప్రియాంక

మాడుగుల : రైతులకు రాయితీపై గడ్డి విత్తనాలను అందిస్తున్నా మని, ఎం.కోడూరు పశువైద్యాధికారిణి పి. భవ్య ప్రియాంక తెలిపారు. బుధవారం అమె విలేఖర్లుతో మాట్లాడుతూ ఐదు కిలోలబరువు గల కాకిజొన్న, మొక్కజొన్న విత్త నాలను రూ.70లకు, కిలోబరువు గల సుగర్‌గ్రేస్ విత్తనా లను రూ.90 లకు రాయితీలపై అందిస్తు న్నామని అమె పేర్కొన్నారు. అలాగే ఊరూర పశుగ్రాస క్షేత్రాలు పథకం కింద ఎకరాకు రూ.22వేలు ఇస్తున్నామని ఇప్పటికే 25 ఎకరాకు ఈనిధులను మంజూరు చేసి మొదటి విడతగా రూ11 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్.సి లకు సునంది పథకం ద్వార ఆడ ఆవు,గేద పెయ్యిలకు 20కిలోల దానాను, ఎస్.టి లకు మనకోడి పథకం కింద రూ.810 చెల్లిస్తే 45 కోడి పిల్లలను అందించడం జరుగుతుందన్నారు. రైతుఅంతా ఈ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అసుపత్రిలో చూడి కట్టేందుకు ఉపయోగించే హార్మోన్ ఇంజప్షుల కొరత ఉందని ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.

## జాలంపల్లి వెళ్లే ఆర్టీసి బస్సును పునరుద్ధరించాలి



మాడుగుల : అనకాపల్లి నుండి వయా వీరనారాయణం మీదుగా జాలంపల్లి వెళ్లే ఆర్టీసి బస్సును మరలా పునరుద్ధరించాలని వీరా నారయణం తదితరు గ్రామస్తులు విజ్ఞప్తి చేసారు. బుధవారం వీరనారాయణం గ్రామ పెద్దలు కాళ్లబాలకృష్ట , ఆర్లి రామునాయుడు, మంత్రాసన్యాసి తదితరులు మాట్లాడుతూ అనకాపల్లి నుండి జాలంపల్లి వెళ్లే ఆర్టీసి బస్సును అధికారులు ఏడాది క్రితం నిలిపి వేయడం జరిగిందన్నారు. దీనివల్ల చింత లూరు, గదబూరు, జి.అగ్ర హరం, పోతనపూడి, పెంటయ్య పాలెం, ఎరుకువాడ, తదితర గ్రామా లకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకుండా పోయిందని దీనివల్ల ఈగ్రామల ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడు తున్నారన్నారు. విద్యార్థులు చోడ వరం కాలేజికి వెళ్లడానికి ఆటోలను, ప్రవేట్ వాహనాలపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది పడు తున్నారన్నారు. ఇటీవల ఆర్టీసి అధికారులు 50 విద్యార్థులకు వనిత పాస్‌లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో అధికాలు తమ సమస్యను తెలియజేయడం జరిగిం దన్నారు. ఈవి షయమై జిల్లా ఆర్టీసి అధికారులకు, కలెక్టర్ దృష్టకి తమ సమస్యను తెలియజేయ నున్నామన్నారు.

### తాగునీటి సరఫరా పునరుద్ధరణ

యలమంచిలి రూరల్ : వరహానదిలో వరదనీటి తాకిడికి కొట్టుకుపోయిన తాగునీటి సరఫరా పైపు లను పునరుద్ధరించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ బి.నాగేశ్వరరావు తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరహానది ఉదృతంగా ప్రవహించడంతో సోముదాపల్లి వద్ద నదిలో ఉన్న పంపుసెట్లు కొట్టుకు పోయాయి. రూ.1.20లక్షల మేర నష్టం వాటిల్లినట్లు డిఈ నాగేశ్వరరావు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



గరివిడి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పశుసంవర్ధక పాల్‌టెక్నిక్ తిరుపతి వైస్ చాన్సలర్ డాక్టర్ వై.హరిబాబు అన్నారు. గరివిడిలో పాల్‌టెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ తేజ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడాకల్చరల్ పోటీలు బుధవారం ప్రారంభ మయ్యాయి. ఈ పోటీలలో రాష్ట్రంలో గల ఎనిమిది కళశాలలకు 250 మంది విద్యా ర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కల్చరల్‌లో రాణిస్తూ ఆల్‌రౌండర్లగా ఎదగా లన్నారు. క్రీడలలో రాణించిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువుగా ఉంటా యన్నారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, తది తర క్రీడలు గరివిడిలో నాలుగు రోజులు పాటు జరగనున్నాయని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి మంచి అవకాశమని అన్నారు. విద్యార్థి దశ నుండే రోజుకో గంట పాటు ఆటలు ఆడితే వారి ఆరోగ్యం చాలా బాగుం టుందని, మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండి ఆరోగ్యవంతులుగా ఉండ వచ్చని ఆయన తెలిపారు. వెటర్నరీ పాల్‌టెక్నిక్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువుగా ఉన్నాయన్నారు. క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించాలని సంబంధజత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఫకీరప్ప, విశాఖ సెంట్రల్ డిఎస్పీ సన్యాసిరావు, ఎస్.వి.వి.యు. తిరుపతి, డాక్టర్ కె. సర్జనరావు, తదితరులు హాజరయ్యారు.

## 6న బొత్స పర్యటన




గరివిడి: ఈనెల 6వ తేదీన మాజీ రాష్ట్రమంత్రి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు బొత్స సత్యనారాయణ గరివిడి, చీపురుపల్లి పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు పొన్నాడ వెంకటరమణ, మీసాల విశ్వేశ్వరరావు, కొణిశ కృష్ణం నాయుడులు తెలిపారు. గరివిడిలో బొత్స క్యాంపు కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 6వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సత్తిబాబు గరివిడిలో గల తన క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారన్నారు. ఇక్కడ నియోజక వర్గంలో గల వైఎస్సార్ సి.పి.నేతలతో సమావేశమవుతారన్నారు. అనంతరం చీపురుపల్లి, వంగపల్లిపేటలో నవరత్నాలు కార్య క్రమంలో పాల్గొంటారు. బొత్స సత్తిబాబు పర్యటనను విజయ వంతం చేయాలని వారు ఆ పార్టీ శ్రేణులను కోరారు.

## నేటి నుంచి గౌరి పౌర్ణమి

లక్కవరపుకోట: మండలంలోని రెల్లి గైరమ్మపేట గ్రామంలో గురువారం నుంచి "గౌరీపౌర్ణమి" నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ వై.వి.రమణ తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం భక్త సినీ రంజని ఆర్కెస్ట్రా, రాత్రి 9 గంటలకు గయోపాఖ్యానం, హరిశ్చంద్ర పౌరాణిక నాటకం జరుగుతుందన్నారు. భక్తకోటి, ప్రేక్షకులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పెరిగిన కూరగాయల ధరలు

### సామాన్యుల గగ్గోలు



నర్సీపట్నం : కూరగాయల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. కొత్తమీర, పచ్చిమిర్చి, మునగ ధరలు రెట్టింపు అయ్యాయి. గత వారం కొత్తమీర కట్ట రూ.20 ఉంటే ప్రస్తుతం రూ.40, పచ్చిమిర్చి రూ.25 నుంచి 30, మునగకాడ రూ.5 నుంచి రూ.15, ఉల్లి కూడా రూ.5పెరిగింది. వంకాయలు రూ.30, బీర రూ.30, బెండ రూ.30, దొండకాయలు రూ.20, టామటా రూ.16, దోసకాయలు రూ.20, క్యారెట్ రూ.40, క్యాప్సికమ్ రూ.60, క్యాబేజీ రూ.60, క్యారెట్ రూ.30, బంగాళదుంపలు రూ.16, అల్లం రూ.40, చిక్కుడు రూ.80, పుదీనా కట్ట రూ.5, అరటికాయలు జత రూ.5 చొప్పున విక్రయిస్తున్నారు. ధరల పెరగడంతో సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు ధరలు తగ్గేలా చూడాలని కోరుతున్నారు.

## జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌కు టి.అర్జాపురం విద్యార్థులు

రావికమతం : టి.అర్జాపురం జడ్పీ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నెల్లూరు జిల్లా గూడూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఈ పాఠశాల నుంచి బాలికల విభాగంలో మత్స్య దుర్గ, ఎం.కుసుమ, బాలుర విభాగంలో ఆర్.క్రాంతికుమార్, ఇల్లపు కృష్ణ, మత్స్య గణేష్, పడాల సాంబశివ,రాజాన చిరంజీవి, పి.శివ, వంశీ తదితర పది మంది తలపడ్డారు. వీరిలో ఉత్తమ ప్రతిభ ఆధారంగా జాతీయ స్థాయి పోటీలకు అండర్ 14 విభాగంలో బి.సతీష్, ఆర్.క్రాంతికుమార్‌లు ఎంపిక కాగా, అండర్ 17 విభాగంలో ఎం.గణేష్‌ను ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నుంచి పాఠశాలలకు ఉత్తర్వులు అందాయి.

ఈ సందర్భంగా వీరిని హెచ్‌ఎం జగ దీశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ మట్టా శ్రీను, ఉపాధ్యాయులు జిపిఎస్. నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు కెవి.రమేష్ నాయుడు అభినందించారు.

## గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు



గొలుగొండ : గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. కొత్తయల్లవరం పంచా యతీలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో రూ.20కోట్లతో అభివృద్ధి చేశా మన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, రాంబాబు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సుర్ల బాబ్జి, ఎంపిటిసి శెట్టి వరహాలమ్మ, సర్పంచ్ కొండమ్మ పాల్గొన్నారు.

## సామాన్యుడికి అందుబాటులో అంతరిక్ష సేవలు

### ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

శ్రీహరికోట: అంతరిక్ష సేవలు సామాన్యుడికి అందుబాటులోకి వచ్చాయని భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఆర్ కురూప్ ఆడిటోరియంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ.. ఉపగ్రహాల ద్వారా మనదేశం ఎంతో అభివ ృద్ధి సాధించిందని చెప్పారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే అంతరిక్ష ప్రయోగాల్లో మనమే ముందున్నాం. శ్రీహరికోట నుంచి విదేశాలకు చెందిన ఎన్నో ఉపగ్రహాలను నింగిలోకి పంపిన ఘనత మనదని పేర్కొన్నారు. విశాఖలో వచ్చిన హుద్‌హుద్ తుపాను, సునామీ తదితర విపత్కర సమయాల్లో ఉపగ్రహాల సహాయంతో సమాచారం తెలుసుకొని ముందస్తు చర్యలు చేపట్టి నష్టాలు నివారించామన్నారు. దేశంలోని యువత వారసత్వ సంపదపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదగాలని వివరించారు. తాను వీధిబడిలో చదివి ఉపరాష్ట్రపతి వరకు ఎదిగానని అన్నారు. ప్రస్తు తం కార్పొరేట్ మోజులో పడి అందరూ మాతృభాషను మరచి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఇస్రో అతితక్కువ ఖర్చుతో మామ్‌ను నింగిలోకి పంపి విజయవంతం చేసింది.

**In the Honourable Court of the Principal District Judge at Visakhapatnam**
**GOP 832/2017**

**Between:**
**Palla Rajeswari**
**W/o.late రామచంద్రరావు, R/at D/no.36-46-72/2,**
**Reddy Kancharapalem, Visakhapatnam.**
**...Petitioner**

**And:**
**-Nill- ...Respondents**

**General Notice**

యిందు మూలంగా యావన్మందికి తెలియజేయునది, పై పిటిషనర్ మైనర్లు అయిన తన మనవల్లు (1) పిన్నింటి కృష్ణవంశీ వెంకటసాయి గణేష్, S/o. late పిన్నింటి శ్రీనివాసరావు, (2) పిన్నింటి కుమార్ శివప్రసాద్, S/o.late పిన్నింటి శ్రీనివాసరావులకు రావలసిన family pension, education మరియు other benefits పొందుటకుగాను, మైనర్లకు గార్డియన్‌గా పిటిషనర్‌ను నియమించమని కోరుతూ పై కోర్టులో, పై నెంబర్ GOP దాఖలు చేసి యున్నారు. కావున ఎవరికైనా, ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల **తే.13-10-2017న ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టు వారి ముందు హాజరై తమకు గల ఆక్షేపణలు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ, హాజరై తెలియజేయగలరు. లేని యెడల మీ పరోక్షమందు కేసు విచారించబడునని తెలియజేయడమైనది.

**Md.SOHEB,**
**Advocates,**
**Visakhapatnam,**
**Cell: 9440190706**

**IN THE HONOURABLE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.1577/2014**

**Between:**
**State Bank of Hyderabad, Akkayyapalem Branch, RASMECCC, Rep. by its Chief Manager, Srinagar, Visakhapatnam.**
**...Plaintiff**
**And:**
**Mr.Mohammad Liyakhat Aliburhan and another**
**...Defendants**

**NOTICE**

**1) Mr.Mohammad Liyakhat Aliburhan, S/o.Md.Burhan Shariff, Muslim, aged 30 years, R/at, flat No.301, Block-c, Ratna Residency, P.M.Palem, Visakhapatnam-530041 and another address D.No.2-26/1, Jalala Street, Yelamanchili, Visakhapatnam.**

**2) Mr.Mohammad Burhan Shariff, S/o.Late Galib Burhan, Muslim, aged 61 years, R/at No.301, Block-c, Ratna Residency, P.M.Palem, Visakhapatnam-530041 and another address D.No.2-26/1, Jalala Street, Yelamanchili, Visakhapatnam. ...Defendants**

Take notice that the above named plaintiff has filed suit against defendants for recovery of a sum of **Rs.4,99,135/-** together with subsequent interest and costs. Number of times the Honourable court ordered notices to the defendants, through court and by registered post, in all the times notices were returned unserved. Therefore you are hereby summoned to appear in the above named court and in the above numbered case on **09-10-2017, at 10.30 AM.,** before the Hon'ble Court, either in person or through a pleader duly instructed and participate in the case proceedings, as other in your absence the matter will proceed with further.

**B.Trinadha Rao**
**E.Srinivasa Rao**
**G.Rami Reddy**
**Smt.B.S.Lakshmi**
**Smt.P.Vijaya Lakshmi**
**Advocates**
**Visakhapatnam-20.**

**IN THE HONOURABLE COURT OF II ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**I.A.493/2017 in O.S.1577/2014**

**Between:**
**State Bank of Hyderabad, Akkayyapalem Branch, RASMECCC, Rep. by its Chief Manager, Srinagar, Visakhapatnam.**
**...Petitioner/Plaintiff**
**And:**
**Mr.Mohammad Liyakhat Aliburhan and another**
**...Respondents/Defendants**

**NOTICE**

**1) Mr.Mohammad Liyakhat Aliburhan, S/o.Md.Burhan Shariff, Muslim, aged 30 years, R/at, flat No.301, Block-c, Ratna Residency, P.M.Palem, Visakhapatnam-530041 and another address D.No.2-26/1, Jalala Street, Yelamanchili, Visakhapatnam.**

**2) Mr.Mohammad Burhan Shariff, S/o.Late Galib Burhan, Muslim, aged 61 years, R/at No.301, Block-c, Ratna Residency, P.M.Palem, Visakhapatnam-530041 and another address D.No.2-26/1, Jalala Street, Yelamanchili, Visakhapatnam. ...Respondents/Defendants**

Take notice that the above named petitioner/plaintiff has filed suit against defendants for recovery of suit amount. The state Bank of Hyderabad merged with state Bank of India from 01-04-2017 onwards, the plaintiff filed amendment application to change the name of the plaintiff from State Bank of Hyderabad to State Bank of India, as notices not served in the suit, notice in the petition also ordered to the respondents by way of paper publication. Therefore you are hereby summoned to appear in the above named court and in the above numbered case on **09-10-2017, at 10.30 AM.,** before the Hon'ble Court, either in person or through a pleader duly instructed and participate in the case proceedings, as other in your absence the matter will proceed with further.

**B.Trinadha Rao**
**E.Srinivasa Rao**
**G.Rami Reddy**
**Smt.B.S.Lakshmi**
**Smt.P.Vijaya Lakshmi**
**Advocates**
**Visakhapatnam-20.**

## డెంగ్యూ జ్వరాల నివారణకు
# నీలవెంబు కషాయం పంపిణీ

యానాం : డెంగ్యూ జ్వరాల నుండి ప్రజలను కాపాడేందుకు ఆరోగ్య శాఖలోని ఆయుర్వేద విభాగంద్వారా నీలవెంబు కషాయం పంపిణీని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మాల్లాడి క్రిష్ణా రావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యే శ్వరరావులు లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ అతిధిగృహం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఇళ్ళ వద్ద దోమలు పెరగకుండా, నీరు నిల్వఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ అయుర్వేద, హెూమియోపతి, నేచరోపతి విభాగలద్వారా విషజ్వరం (డెంగ్యూ) రాకుండా ఉచితంగా నీలవెంబు కషాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి విభాగాల్లో ప్రతిరోజు పంపిణీచేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ దీనిని స్వదినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఆయుర్వేద వైద్యులను సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద ప్రదాన వైద్యాధికారి డాక్టర్ స్టానిన్ స్టివెన్‌సన్, బళ్ళ శ్రీనాథ్, కె. నరసింహమూర్తి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపును తనిఖీ చేసిన అధికారులు



రావులపాలెం : జిల్లా కలెక్టరు ఆదేశాలమేరకు మండలంలోని గోపాలపురం ఇసుక ర్యాంపును బుధవారం తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్, ప్రత్యేకాధికారి డా॥ శివాజి, ఎమ్‌పిడిఓ వై ఉమా మహేశ్వరరావులు పరిశీలించారు. ర్యాంపును ప్రారంభించేందుకు అనువుగా ఉన్నదిలేనిది పరిశీలించామని గోదావరిలో నీరు ప్రవహిస్తుండడంతో ర్యాంపు దారి మూసుకొనిపోవుటవల్ల ఇసుక తీయుటకు అనువుగా లేదని నిర్ధారించామన్నారు. పది రోజుల తరువాత మరల పరిశీలించి కలెక్టరుకు నివేదిక సమర్పిస్తామని వారు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ ర్యాలీ

తాళ్లరేవు : జిఎస్‌పిసి పరిశ్రమ ఎదుట సెక్యూరిటీ గార్డులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారానికి జిఎస్‌పిసి, ఒఎన్‌జిసి కంపెనీల యాజమాన్యం చర్చలకు రాకపోవడంతో కార్మికులు నిరసన ర్యాలీ చేసారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు దీక్షా శిబిరాన్ని సందర్శించి సెక్యూరిటీగార్డుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎంపి పి. రవీంద్రబాబు కేంద్ర దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు బి. రవివర్మ, ఎ. అప్పనబాబు, డి. శ్రీని వాసు తెలిపారు.

# పేదప్రజల రుణం తీర్చుకోవడానికే ఇంటింటికీ తెలుగుదేశం



విశాఖపట్నం : గత ఎన్నికల్లో ఘన విజయం అందించిన పేద ప్రజల రుణం తీర్చుకోవడానికే ఇంటింటికి తెలుగుదేశంతో మీ ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఉద్ఘాటించారు. మీ సమస్యలు పరిష్కరించడానికే మీ ముందుకు వచ్చానన్నారు. మీ సమస్యలు, ఇబ్బందులు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం 30వ వార్డు ప్రజలను కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రజలు ఆయన బ్రహ్మరథం పట్టారు. ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దాసరి దుర్గారెడ్డి, దాసరి కనకమహాలక్ష్మి, దాసన సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ప్రవేశానికి గడువు పొడిగింపు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ 2017-18 విద్యా సంవత్సరానికి ప్రవేశ గడువు ఈనెల15 తేది వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహాం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రవేశ విధానం ఆల్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విద్యార్ధులు ప్రాస్పెక్టస్ కం అప్లికేషన్ ఫారం సంబధిత స్టడీ సెంటర్ నుండి ఉచితంగా పొంది ,వివరాలను పూరించి సంబంధిత కో-ఆర్డినేటర్ ద్వారా ఆన్‌లైన్ చేయించుకొని ప్రింట్ పొందాలన్నారు. తప్పులు ఏమైనా ఉంటే ఆన్ లైన్ కేంద్రాల వద్ద అదనంగా రూ35 చెల్లించి సవరించు కోవాలన్నారు. పదవ తరగతి, ఒసి పురుషులకు మరియు అన్ని వర్గాల మహిళలకు రూ.1500లు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మరియు పిహెచ్‌సి పురుషులు రూ.1100లు, ఇంటర్మీడియట్ ఒసి పురుషులకు మరియు అన్ని వర్గాల మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మరియు పిహెచ్‌సి పురుషులకు రూ.1400లు చెల్లించాలన్నారు. స్టడీ సెంటర్‌లో ఏవిధమైన రుసుం చెల్లించ నవసరం లేదని, దళారులను నమ్మవద్దన్నారు.

మరిన్ని వివరాలకు సమీప ఎ1-కేంద్రాలను లేదా ,జిల్లా కో-ఆర్డినేటర్ కె.జనార్ధన రావు 8008403504, 9959495486లను సంప్రదించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహాం తెలిపారు.

# ఘర్షణ సంఘటనపై రెండు కేసులు నమోదు

రావులపాలెం : తనపై వ్యక్తిగత దూషనలకుదిగి దాడి చేసారంటూ బుధవారం రావులపాలెం పోలీస్‌స్టేషనులో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట మండలం, పలివెల గ్రామానికి చెందిన దిగుమర్తి చినబాబు మంగళవారం రాత్రి తన స్నేహితునితో కలసి రావులపాడులో గల విశిష్ట రెస్టారెంటుకు వెళ్ళామని, భోజనం చేసి ఆ ప్రక్కన గల ఎస్‌వి వేబ్రిడ్జి వద్ద నిల్చుండగా వేబ్రిడ్జికి చెందిన అయిదుగురు వ్యక్తులు వచ్చి ఇక్కడ ననీకు పనేంటని నాతో వాగ్వివాదానికి దిగి కులం పేరుతో దూషించి, కొట్టినట్లు చినబాబు ఫిర్యాదులో పేర్కొన్నాడని ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ తెలిపారు.

దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## క్రీడాకారునికి ఆర్థిక సహాయం

తాళ్లరేవు : తాళ్లరేవు సత్యసాయి ఆంగ్ల మాద్యం పాఠశాలకు చెందిన వి. రమణ మంజునాద్ హరిద్వారలో ఈ నెల 6, 10, 18 తేదీలలో జరిగే జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక అయ్యారు. హరిద్వార వెళ్ళేందుకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం తాళ్లరేవు లయన్స్ క్లబ్ రూ. 5 వేలు, మల్లాడి రాజేంద్రప్రసాద్ రూ. 20 వేలు మంగళవారం అందచేశారు. చిన్నవయస్సులోనే మండల, జిల్లా, రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ప్రతిభ కనభరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ పి. ఆదినారాయణ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీను, ఉపాధ్యాయులు, తదితరుల పాల్గొన్నారు.

## ఉచిత కిట్లు పంపిణీకి దరఖాస్తులు

యానాం : సంక్షేమశాఖ ద్వారా రజకులకు ఇస్త్రీ పెట్టెలు, నాయీ బ్రాహ్మణలకు బారబర్ కుర్చీలు, బారబర్ కిట్లు మరియు 85 కంటె తక్కువ అంగవైకల్యం కలిగి (కాళ్ళతో పనిచేయగలిగిన) దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు సైకిల్‌లు ఉచితంగా పుదుచ్చేరి ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. అర్హతకలిగిన స్థానికులు ఆయా విభాగాల దరఖాస్తులు సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయం నుండి పొంది పూర్తిచేసి శుక్రవారం లోపుగా కార్యాలయఎమంలో అందచేయవలసిందిగి ఆయన తెలిపారు.

## వాడపల్లి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ద్వజస్థంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా బుధవారం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవ కళా శారధన పంచసయ్యదివాసం యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమములు ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు జరిపించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ఈఓ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న డిఐజి



రావులపాలెం : తూర్పుగోదావరి జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామిని ఏలూరు రేంజ్ డిఐజి పి.వి.ఎస్. రామకృష్ణ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వీరిని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణతో స్వాగతం పలికారు. స్వామి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భముగా ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓలు డిఐజికి స్వామి చిత్ర పటాన్ని బహూకరించారు.

## చంద్రన్న బీమా పరిహారం అందజేత

ఆలమూరు : మండల కేంద్రం ఆలమూరుకు చెందిన షేక్ సిద్దా సాహెబ్ సాధారణ మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు) చేతుల మీదుగా చంద్రన్నభీమా పరిహారం అందజేసారు. ఈ సందర్భంగా భీమామిత్ర పి.శిరోమణి మాట్లాడుతూ గతంలో సాధారణ మరణానికి చంద్రన్న భీమా పథకానికి రూ. 30 వేలు వుండేదని, తాజాగా అక్టోబర్ 2నుండి దీనిని 2 లక్షలకు పెంచినట్లు ఆమె తెలిపారు. ముందుగా చనిపోయిన వెంటనే రూ.5వేలు నగదు అందజేయగా మిగిలిన మొత్తం మృతుని కుటుంబానికి చెందిన బ్యాంకు ఖాతాకు జమ అవుతుందని ఆమె వివరించారు.

## అంగన్‌వాడీ సెంటర్లుకు వంటపాత్రలు అందజేత



ఆలమూరు : మండల పరిధి సంధిపూడి గ్రామంలోని 3 అంగన్‌వాడీ సెంటర్లుకు అన్న అమృత హస్తం క్రింద పంచాయితీ సమకూర్చిన వంటపాత్రలను బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో సర్పంచ్ ఎరుబండి నాగమణిబుజ్జి చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుత్తుల శ్రీనివాసు, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలిగొట్ల స్విర్థ శ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మామిడిపాలెంలో మంచినీటి కేంద్రం



భీమునిపట్నం : మండలంలో గల మామిడి పాలెం గ్రామంలో కలిగొట్ల స్విర్థ శ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంచినీటి కేంద్రాన్ని వైస్ చైర్మన్ బి బసంత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో అన్నదానం, విద్యాదానం, జలదానం చేయడం ఎంతో మంచిదని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారు 1000 మంది నివసిస్తున్నారు. వీరికి రోజూ ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు స్వచ్ఛమైన నీటిని అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు ఉచితంగా వాటర్ కేన్లు ఉడా వైస్ చైర్మన్ బి బసంత్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె. సూర్యనారాయణమూర్తి, కె. భానోజీరావు, విశాఖ పోర్టు ట్రస్టు రిటైర్డు చీఫ్ ఇంజనీరు పివి మురళీమోహన్ రావు, ఆర్. బసవకృష్ణమూర్తి, ఎన్. సాదూరావు, పూడికిల లక్ష్మీనారాయణ, గుండుసు మదునాయుడే, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ స్మార్ట్ సిటీ మిషన్ డాక్యుమెంట్ 2022 రూపొందించాలి

- జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా



కాకినాడ : కాకినాడ స్మార్ట్‌సిటీ పనుల్లో మిషన్ డాక్యుమెంట్ 2022ను వెంటనే రూపొందించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కాకినాడ కలక్టరేట్‌లో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ పనుల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు స్పెషల్ వెహికిల్ మోడ్‌లో నిర్ణీత సమయంలో జరగాలని ఆయన ఆదేశించారు. ఇందులో భాగంగా వివేకానంద పార్క్, ఆనంద భారతి గ్రౌండ్, జగన్నాధపురం బ్రిడ్జి వద్ద వేరియబుల్ మెసేజింగ్ సిస్టం పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు.

ఏటిమొగలో సినరేజ్‌ట్రీట్‌మెంట్ పనులు, సిస్టం ఫేజ్ 1,2 పనులు, కెనాల్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ పనులు మొదలుపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ. మల్లిఖార్జున, డిఆర్ఒ ఎం. జితేంద్ర, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఎస్ అలీంబాష, కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ సిఇఒ జె. సుజయ్ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డేజ్ హెూమ్ సేవలు బాగున్నాయి

యానాం : స్థానిక ఓల్డేజ్ హెూమ్ ద్వారా వృద్ధులకు అందిస్తున్న సేవలు, నిర్వాహణ చాలా బాగున్నాయని ఢిల్లీ ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి అంబర్షి అన్నారు. రెండురోజుల పర్యటనకు యానాం వచ్చిన ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఓల్డేజ్ హెూమ్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 15 సంవత్సరాల క్రితం పుదుచ్చేరి కలెక్టర్‌గా పర్యాటక శాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో యానాం వచ్చేనని, మరల ఇప్పుడు వచ్చానన్నారు. అప్పటికి ఇప్పటికీ యానాం పర్యాటక అందాలలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయన్నారు.

ఓల్డేజ్ హెూమ్, ఐబ్యాంక్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహణను కొనియాడారు. అంబర్షిను వృద్ధాశ్రమం కార్యదర్శి పి. గంగయ్య మార్యాద పూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్ఆర్ బోటాని కల్ గార్డెన్స్, ఓబ్లిక్ టవర్, డాక్టర్ వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియంలను సందర్శించారు.

# వర్మి కంపోస్ట్‌పై అవగాహన సదస్సు



ఆలమూరు : జిల్లాలో మోడల్ మండలాలు ఎంపికలో భాగంగా ఆలమూరు మండలం ఎంపికయ్యింది. దీంతో పంచాయితీరాజ్ కమీషనర్ ఆదేశానుసారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వర్మి కంపోస్ట్‌పై మండలంలో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఎంపిడిఓ నాతి బుజ్జి అద్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డి.పి.ఆర్.సి. అధికారులు సునీల్, ఆర్మ్‌స్ట్రాంగ్, గోపాలరాజు, ఎమ్.ఎస్.ఎన్.రెడ్డి, డి.పి.ఎం. శాస్త్రిలు మాట్లాడుతూ మండలం మొత్తం జనాభా 74 వేలు మందికాగా ప్రతి 100మందికి ఒక క్లీన్ అంబాసిడర్ చొప్పున 74 మందిని నియమించబడునని ప్రతి 3వేల మంది జనాభాకు ఒకటి చొప్పున కమ్యూనల్ మొబలైజర్ చేయాలన్నారన్నారు.

ఈ మొత్తాన్ని 4 టీమ్‌లుగా విభజించి, 4 గ్రామాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రతీ గ్రామాన్ని 3 రోజులు చొప్పున ప్రోగ్రామ్ నిర్వహించుకోవాలన్నారు. ఇందులో శుభ్రతతో పాటు, పశువులపేడ సేకరించి, సంపద కేంద్రశాలల వద్దకు చేర్చాలని, నాడెఫ్ పిట్‌లో చెత్తపేడ, వానపాములు కలిపివేయాలని వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మ హత్యపై
# విచారణ జరిపించాలని సీపీఎం డిమాండ్

కాకినాడ : కాకినాడ సబ్‌డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయం సమీపంలో ఆర్‌అండ్‌బి అతిధి గృహం వెనుక నడిరోడ్డు పై ఒక మహిళ కిరోసిన్ పోసుకొని తనకు తానుగా ఆత్మ హత్య చేసుకొని మరణించడం పట్ల సిపియం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.సిపియం జిల్లా కార్యదర్శి దువ్వా శేషుబాబ్జి నగరకార్యదర్శి పలివెల వీరబాబు బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదలచేసారు. మహిళల పట్ల కొన సాగుతున్న నిర్లక్ష్యం, వారికున్న అభద్రతతే ఇటువంటి ఘటనలకు కారణంగా భావించవచ్చన్నారు. జరిగిన సంఘంటనపై సమగ్ర విచారణ జరిపించాలని సిపియం డిమాండ్ చేస్తుందన్నారు.మృతురాలి కుటుంబసభ్యులను విచారించి అవసరమైతే తగు సహయం అందించాలన్నారు. ఈసంఘటన విచారనలో సిసి పుటేజీలను పరిశీలించి మరణానికి సంబంధించిన కారణాలను తెలుసు కోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట మైన చర్యలు చేపట్టాలన్నారు.

# చంద్రన్న బీమా అందచేత



భీమునిపట్నం : భీమునిపట్నం నేరళ్లవలస కాలనీకి చెందిన కుప్ప అప్పారావు మృతిచెందాడు. ఈయన చంద్రన్న బీమాలో సభ్యుడుగా ఉండటంతో మృతిడి భార్య అప్పలనర్సమ్మకు పట్టణ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజు తక్షణ సహాయంగా రూ. 5 వేలు ఆరి&థక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పియోగి, పి. లక్ష్మీకుమారి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## డాక్టరేట్ అందుకున్న మోహన్‌బాబు



డైలాగ్ కింగ్ మోహన్‌బాబుకు ఎంజీఆర్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అందించింది. బుధవారం చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సి. విద్యాసాగర్‌రావు.. మోహన్‌బాబుకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోను మంచు విష్ణు సొంత నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. ఇది గర్వపడే సమయమని పేర్కొంది. ఇదే సందర్భంగా మంచు విష్ణు ట్విటర్‌లో ఆనందం వ్యక్తం చేశారు. ఎంజీఆర్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన నా హీరో, నా తండ్రికి శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు. తండ్రితో కలిసి దిగిన ఓ చక్కటి ఫొటోను పోస్ట్ చేశారు. చెన్నైకి సోదరుడు మంచు మనోజ్‌తో కలిసి వెళ్లి తన తండ్రిని సర్‌ప్రైజ్ చేసినట్లు మంచు లక్ష్మి ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ తీసిన ఫొటోలను పంచుకున్నారు.

నటుడిగా, నిర్మాతగా, రాజకీయవేత్తగా మోహన్‌బాబు అందరికీ సుపరిచితమే. ఆయన దాదాపు 560 చిత్రాల్లో నటించారు. రాజ్యసభ సభ్యుడిగానూ పనిచేశారు. ఆయన సేవను గుర్తించి భారత ప్రభుత్వం 2007లో పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.

ప్రస్తుతం మోహన్‌బాబు గాయత్రి అనే చిత్రంలో నటిస్తున్నారు. మదన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. మామ మంచు అల్లుడు కంచు తర్వాత ఆయన నటిస్తున్న చిత్రమిది.

## ప్రకాశ్‌రాజ్‌పై కేసు నమోదు

ప్రముఖ నటుడు ప్రకాశ్‌రాజ్‌పై కేసు నమోదైంది. ప్రధాని పై ప్రకాశ్‌రాజ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఉత్తర్రపదేశ్ రాజధాని లఖ్‌నవూకు చెందిన ఓ న్యాయవాది ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. అక్టోబరు 7న ఈ కేసుకు సంబంధించిన వాదోపవాదాలను కోర్టు విననుంది.

బెంగళూరులో రెండు రోజుల క్రితం ప్రకాశ్‌రాజ్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం వె%ఖరిని నిరసిస్తున్నట్టు తెలిపారు. పాత్రికేయురాలు గౌరీ లంకేశ్ హత్య విషయంలో కేంద్రం వె%ఖరి బాధ కలిగించిందని చెప్పారు. ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ లఖ్‌నవూకు చెందిన న్యాయవాది కేసు పెట్టారు.



## విలన్‌గా వస్తాడట!



లాహిరి లాహిరి లాహిరిలో' చిత్రంతో పరిచయమై దాదాపు 30 చిత్రాల్లో నటించిన ఆదిత్య ఓం ఆ తరువాత తెరమరుగయ్యాడు. అయితే ఆదిత్య ఓం నటించి, దర్శకత్వం వహించిన 'ఫ్రెండ్ రిక్వెస్ట్' గత సంవత్సరం విడుదలైంది ఈ సినిమా ఎప్పుడు వచ్చిందో ఎప్పుడు వెళ్లిందో కూడా ఎవరికీ తెలియదు. దీంతో ఇప్పుడు ఆదిత్య ఓం విలన్ పాత్రలు, విలక్షణ పాత్రలు పోషించేందుకు సిద్ధమయ్యారు.

అక్టోబర్ 5 ఆదిత్య ఓం పుట్టినరోజు సందర్భంగా ఈ సరికొత్త నిర్ణయం తీసుకున్నానని, ఈ విషయంలో తనకు సీనియర్ నటులైన జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్‌లను ఆదర్శంగా తీసుకున్నట్టు తెలిపారు. హీరోగా ఒకటిన్నర దశాబ్దంగా తనను ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు సదా కృతజ్ఞుడనై వుంటానని, ఇకపై విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా ప్రేక్షకులు ఆదరిస్తారన్న నమ్మకం తనకు వుందని ఆదిత్య ఓం తెలిపారు.

## ఆమె కోసం రజనీ ఎన్ని వంటలు చేయించారో!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కాలా. పా. రంజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. హ్యూమా ఖురేషీ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కాగా ఈ సినిమా సెట్‌లో హ్యూమ కోసం రజనీ రకరకాల రుచికరమైన వంటలు చేయించారట. ఈ విషయాన్ని హ్యూమ ట్విటర్ ద్వారా తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. అన్ని రకాల వంటలను కలిపి తీసిన ఫొటోను పోస్ట్ చేశారు. కాలా ఉత్తమ టీమ్.. ఇంత మంచి ఆహారం ఏర్పాటు చేయించినందుకు ధన్యవాదాలు రజనీకాంత్ సర్ అని ఆమె ట్వీట్ చేశారు.

కాలాలో రజనీ గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నారు. రజనీ భార్యగా ఈశ్వరీరావు నటిస్తున్నారు. నానా పటేకర్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. రజనీ అల్లుడు, హీరో ధనుష్ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మరోపక్క శంకర్ దర్శకత్వంలో తలైవా నటించిన 2.0 చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

## ఇక 'సై..రా' బాధ్యత ఉపాసనదే!

చాలా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న చిరంజీవి 151వ చిత్రం సై..రా నరసింహారెడ్డి. ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్‌తోనే ఆగిపోయింది. చిరు బర్త్‌డే సందర్భంగా ఫస్ట్ లుక్ రిలీజ్ అయింది అంతే.. నాటి నుంచి సెట్స్‌పైకి వెళ్లలేదు. షుటింగ్‌కి సంబంధించిన సెట్టింగ్స్ మాత్రం వేస్తున్నారు..

కానీ షుటింగ్‌కి మాత్రం ముహూర్తం కుదరట్లేదు. సెప్టెంబర్‌లోనే జరుగుతుందని భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల అక్టోబర్‌కి మారింది. దీనికి కారణం.. రామ్ చరణ్ రంగస్థలం సినిమా షుటింగ్‌లో బిజీగా ఉండటమేనని తెలుస్తోంది. ఇప్పటికీ చెర్రీకి సై..రా షుటింగ్ కోసం సమయం కేటాయించలేక పోవడంతో నిర్మాణ బాధ్యతలను తన భార్య ఉపాసనకు అప్పగించినట్టు తెలుస్తోంది. ఆల్రెడీ ఆమె అపోలో హాస్పిటల్ వ్యవహారాలు, రామ్ చరణ్ ట్రూ జెట్ ఎయిర్ లైన్స్‌కి సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు.




## చరణ్ ఐటంసాంగ్‌లో పూజా హెగ్డే



రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రంగస్థలం 1985' చిత్రంలో హీరోయిన్‌గా సమంత నటిస్తోంది. అయితే సుకుమార్ సినిమా అనగానే అందులో గ్యారంటీగా ఐటంసాంగ్ ఉంటుంది. ఐటంసాంగ్ లేకుండా సుకుమార్ సినిమాని ఊహించడం కూడా కష్టం. ఎప్పటిలానే సుకుమార్ ఈ చిత్రంలో కూడా ఓ బంపర్ ఐటం సాంగ్‌ని ప్లాన్ చేశాడని తాజాగా వార్తలు వచ్చాయి. అయితే ఈ ఐటంసాంగ్‌లో చరణ్ 'జంజీర్' చిత్రంలో హీరోయిన్‌గా చేసిన ప్రియాంకా చోప్రా నర్తించబోతోందని వార్తలు వినిపించాయి. ఆ తర్వాత ప్రియాంకా కాదు బాలీవుడ్‌కి చెందిన మరో భామ కరీనా కపూర్ ఈ సాంగ్‌లో చేయనుందని, దీని కోసం భారీ రెమ్యూనరేషన్ కూడా ఇచ్చారని కథనాలు వచ్చాయి. అయితే ఈ సాంగ్‌లో చరణ్‌తో జత కట్టబోతోన్న భామ గురించి అఫీషియల్‌గా సమాచారం వచ్చేసింది. ఇందులో ఎటువంటి బాలీవుడ్ హీరోయిన్ చేయడం లేదు. 'దువ్వాడ జగన్నాథమ్' చిత్రంలో అల్లు అర్జున్ సరసన హీరోయిన్‌గా నటించిన పూజా హెగ్డే ఈ ఐటంసాంగ్‌లో చేయబోతోన్నట్లుగా చిత్ర యూనిట్ అఫీషియల్‌గా తెలియజేసింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు ఈ విషయాన్ని తమ ట్వీట్టర్ పేజ్‌లో తెలియజేశారు. అల్లు అర్జున్‌తో సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన పూజా.. ఈ ఐటం సాంగ్‌తో మెగా హీరోయిన్‌గా మెగా ఫ్యాన్స్‌కి మరింత చేరువకానుందన్నమాట.



# పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి

- 20వ వార్డు కార్యాలయం సందర్శన
- దండుబజార్, భుజంగరావుపేట, రామజోగిపేట, ఆంధోనినగర్ వెంకటపతిరాజునగర్, నౌరోజీ రోడ్లలో పర్యటన
- ఫుట్‌పాత్‌లను సక్రమంగా నిర్వహించండి
- వేకంట్ ల్యాండ్స్‌కు జరిమాన విధించండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: నగర పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం 20వ వార్డు కార్యాలయాన్ని సందర్శించి బయోమెట్రిక్, హాజరు పట్టీని పరిశీలించి పలు సూచనలు చేశారు. దండుబజార్ వార్డు కార్యాలయ, భవననిర్మాణం, ఫంక్షన్ హాల్ నిర్మాణాలను పరిశీలించారు. వార్డు ఎదురుగా దగ్గరలో పరిశుభ్రత సక్రమంగా లేదని పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు. అనంతరం భుజంగరావుపేట, రామజోగిపేట, ఆంధోనినగర్, వెంకటపతిరాజు నగర్, నౌరోజి రోడ్లలో పర్యటించి పరిశుభ్రత, పాటించాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. డంపర్ బిన్ల క్రింద పేరుకుపోయిన మురికి, చెత్తను పరిశుభ్రంగావించాలని ఆదేశించారు. ఫుట్‌పాత్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆంధోనినగర్‌లో పడిపోయిన స్దితిలో నున్న గృహంలో నివశిస్తున్న వృద్ద దంపతులుకు వేరేచోట గృహం కేటాయించాలని ఆదేశించగా, అప్పటికే గృహం కేటాయించారని, త్వరలో ఖాళీచేసి వెళ్ళిపోతామని పేర్కొన్నారు.

వెంకటపతిరాజునగర్‌లో డ్రెయిన్ పూడుకుపోయి, మురుగు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో కమిషనర్ స్వయంగా పర్యవేక్షించి కాలువల పూడిక తీయించారు. ప్రజలు కాలువలు, డ్రెయిన్లలో చెత్త, ప్లాస్టిక్, ప్లాస్టిక్ వస్తువులను వేయవద్దని, మురుగు ప్రవహించకుండా రోడ్లపైకి రావడం, దోమలు ప్రబలడానికి కారణంగా భావించారు.

స్వచ్ఛ భారత్‌మిషన్-స్వచ్ఛ విశాఖలో భాగంగా ప్రతి పౌరుడు స్వచ్ఛాగ్రాహి కావాలని, క్రమశిక్షణతో స్వచ్ఛతకు పాటు పడాలని అభిభాషించారు.

వేకంట్ ల్యాండ్స్‌ను చెత్త కుప్పలుగా మారుస్తున్నందున, వాటి యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయడం, జరిమాన విధించడం చేయాలని కోరారు.

నౌరోజి రోడ్‌లో రోడ్లపై బండ్ల వ్యాపారులు పరిశుభ్రతకు ఆటంకం లేకుండా చూడాలని పేర్కొన్నారు. నగర పరిశుభ్రతకు, ప్రజారోగ్యానికి భంగం లేకుండా చూసుకోవాలని హితవు పలికారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రధరరావు, ఇ.ఇ మహేష్, ఏసిపి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీజ్‌లోకి మహిళా అంపైర్..!



న్యూఢిల్లీ : మైదానంలోకి మహిళా అంపైర్లు రాబోతున్నారు. వారు కేవలం మహిళలు ఆడే క్రికెట్ మ్యాచ్‌లకే పరిమితం కాకుండా.. పురుషుల మ్యాచ్‌లకి కూడా అంపైరింగ్ చేయబోతున్నారు. తాజాగా ఆస్ట్రేలియాకి చెందిన మహిళా అంపైర్ పాలోసాక్ ఓ పురుషుల మ్యాచ్‌కి అంపైరింగ్ చేసి అరుదైన ఘనతని అందుకుంది. 29 ఏళ్ల పాలోసాక్.. ఆస్ట్రేలియా ఎలెవన్, న్యూ సౌత్ వేల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌కి అంపైర్‌గా పనిచేసింది. పురుషుల ఫస్ట్‌క్లాస్ స్థాయి మ్యాచ్‌ల్లో ఒక మహిళ అంపైర్‌గా పనిచేయడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి.

నేను ఎప్పుడూ క్రికెట్ ఆడలేదు. కానీ.. మ్యాచ్‌లు చూస్తుండేదాన్ని. ఈ ఆసక్తిని గమనించిన మా నాన్న నన్ను ఓ అంపైర్ కోర్సులో చేర్చారు. పురుషుల ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌కి అంపైరింగ్ చేసే అవకాశం రావడం గొప్పగా భావిస్తున్నాను. ఈ రంగంలో నేను మెరుగ్గా రాణించగలిగితే.. మరి కొంత మందికి మార్గదర్శకంగా ఉంటుంది అని పాలోసాక్ వివరించింది. అతి తక్కువ కాలంలోనే ఎలైట్ లెవల్ స్థాయికి పాలోసాక్ చేరుకోగలిగిందని.. ఇదే ప్రతిభని కొనసాగిస్తే పురుషుల అంతర్జాతీయ మ్యాచ్‌లకి కూడా ఆమె అంపైరింగ్ చేయగలదని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో ధీమా వ్యక్తం చేశారు.

# వడ్డీరేట్లు యథాతథం

## ఆర్‌బీఐ ప్రకటన



దిల్లీ: విశ్లేషకుల అంచనాలే నిజమయ్యాయి. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) బుధవారం ప్రకటించింది. ఆర్‌బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ ఆధ్వర్యంలోని పరపతి విధాన కమిటీ సమావేశం జరిగింది. ఇందులో రెపోరేటు యథాతథంగా ఆరు శాతం కొనసాగించాలని కమిటీ నిర్ణయించింది. రివర్స్ రెపో రేటు, సీఆర్‌ఆర్‌లలో కూడా ఎలాంటి మార్పులు చేయకుండా 5.75శాతం, 4శాతంగా ఉంచారు. అయితే ఎస్‌ఎల్‌ఆర్‌ను మాత్రం 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 19.5శాతం చేశారు.

కాగా.. 2017-18 సంవత్సరంలో వృద్ధిరేటు మరింత తగ్గుతుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. తొలుత వృద్ధిరేటు 7.3శాతంగా ఉంటుందని అంచనా వేసిన రిజర్వ్‌బ్యాంకు తాజాగ దాన్ని 6.7శాతానికి సవరించింది. అయితే ద్రవ్యోల్బణం మాత్రం 4.2 నుంచి 4.6శాతంగా ఉంటుందని అంచనా వేసింది.

# వెండితెరపై ఇస్రో మాజీ ఛైర్మన్ జీవితం

ముంబయి: ఇస్రో మాజీ ఛైర్మన్ కె.రాధాకృష్ణన్ జీవితం వెండితెరపై రాబోతోంది. బాలీవుడ్ దర్శకుడు నిఖిల్ అడ్వాణీ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఓసారి ప్రధాని నరేంద్రమోదీ మాంగళ్ యాన్ మిషన్ బృందంతో కలిసి దిగిన ఫొటోను దర్శకుడు నిఖిల్ చూశారట. ఆ ఫొటో నచ్చి రాధాకృష్ణన్ గురించి మరింత తెలుసుకోవాలన్న ఆసక్తి కలిగింది. దీంతో రాధాకృష్ణన్ రాసిన మై ఒడిస్సీ పుస్తకం చదివారట.

దాని నుంచి స్ఫూర్తి పొంది ఈ సినిమా తీయాలనుకున్నానని నిఖిల్ తెలిపారు. ఈ సినిమా విషయమై రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. ఓ కుగ్రామం నుంచి వచ్చిన తాను చిన్నప్పుడు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని నేటి యువత తనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

# కాస్త జోరు తగ్గినా.. లాభాలే..




ముంబయి: వరుసగా రెండో రోజు స్టాక్‌మార్కెట్లు లాభాల్లో పయనించాయి. ఆర్‌బీఐ విధాన పరపతి సమీక్ష నేపథ్యంలో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. దీంతో ఆరంభం నుంచే లాభాల జోరు సాగించాయి. అయితే వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. దీంతో సూచీలు కాస్త జోరు తగ్గించినప్పటికీ.. చివరకు లాభాలను దక్కించుకున్నాయి. సెన్సెక్స్ 170 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మాత్రం 9,920 మార్కును దాటలేకపోయింది. ఈ ఉదయం 23 పాయింట్ల స్వల్ప లాభంతో 31,520 వద్ద ట్రేడింగ్ ఆరంభించిన సెన్సెక్స్.. కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నానికి భారీ లాభాల దిశగా దూసుకెళ్లింది. ఒకానొక దశలో 200 పాయింట్లకు పైగా ఎగబాకింది. అయితే ఆర్‌బీఐ నిర్ణయం తర్వాత కాస్త నెమ్మదించిన సూచీ.. చివరకు 174 పాయింట్లు లాభపడి 31,672 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 55 పాయింట్ల లాభంతో 9,915 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 65.00గా కొనసాగుతోంది.

# భారత అణు జలాంతర్గామికి ప్రమాదం



న్యూదిల్లీ: భారత్‌కు చెందిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ చక్ర ప్రమాదానికి గురైంది. సముద్రంలో ఏదైనా నౌకను ఢీకొనడం వల్లగానీ, లేకపోతే విశాఖలోని షిప్‌యార్డ్‌లోకి ప్రవేశించే సమయంలో తుక్కును ఢీకొనడం వల్లగానీ ఈ ప్రమాదం జరిగి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై నావికాదళ అధికారులు స్పందించలేదు.

***కఠినమైన లోహంతో తయారీ..***

ఈ జలాంతర్గామిని రష్యా నుంచి 10 ఏళ్ల లీజుకు తీసుకున్నారు. ప్రస్తుతం జరిగిన ప్రమాదంలో జలాంతర్గామి ముందు భాగంలోని టార్పెడో ట్యూబ్ కింద ఉండే సోనార్ డోమ్ దెబ్బతింది. టైటానియం అనే కఠినమైన లోహంతో దీన్ని తయారు చేస్తారు. దీంతో ఈ భాగం తయారీకి ప్రత్యేక మైన యంత్రాలు, నిపుణులు కావాలి. దీనికి విశాఖ పట్టణంలోనే మరమ్మతులు చేయనున్నారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతో తయారైన ఐఎన్ఎస్ అరిహంత్ జలాంతర్గామిని కూడా విశాఖలోనే తయారు చేశారు.

***నిశ్శబ్ద యోధుడు..***

2012లో భారత నావికాదళంలో ప్రవేశించిన ఐఎన్ఎస్ చక్ర చాలా కీలకమైంది. ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సబ్‌మెరైన్లలో ఇది కూడా ఒకటి. రష్యాకు చెందిన అకులా-2 శ్రేణి సబ్‌మెరైన్ల అప్‌గ్రేడ్ వెర్షన్‌ను భారత్ లీజుకు తీసుకుంది.

ఇది కేవలం అణుశక్తితో పనిచేస్తుంది. దీనిలో అణ్వస్త్రాలు ఉండవు. కానీ అత్యంత రహస్యంగా ప్రయాణించి శత్రునౌకలను ముంచివేయడంతో పాటు భూమిపై లక్ష్యాలనూ ఛేదిస్తుంది. ప్రపంచంలో ఇటువంటివి కేవలం అమెరికా, రష్యా దగ్గర మాత్రమే ఉన్నాయి.


మేలుకో వినియోగదారుడా మేలుకో

వస్తువులు మరియు సేవల పన్ను

1 దేశం పన్ను మార్కెటు



## సర్వ సాధారణంగా ఉపయోగించే ఐటమ్‌లకు తక్కువ జిఎస్‌టి వర్తిస్తుంది

క్రింది పేర్కొన్న వస్తువులపై జిఎస్‌టి క్రింద వర్తించు పన్ను జిఎస్‌టికు ముందు గల పరోక్ష పన్నుల కంటె తక్కువ.

ఇంతకుముందు పరోక్ష పన్నులు VS. జిఎస్‌టి రేటు

| వస్తువు వివరణ | జిఎస్‌టికు ముందు వర్తించేది | జిఎస్‌టి రేటు | వస్తువు వివరణ | జిఎస్‌టికు ముందు వర్తించేది | జిఎస్‌టి రేటు | వస్తువు వివరణ | జిఎస్‌టికు ముందు వర్తించేది | జిఎస్‌టి రేటు |
|---|---|---|---|---|---|---|---|---|
| గోధుమ | 2.5% | 0% | ఆర్ఎస్‌పి జత రూ. 500 వరకు పాదరక్షలు | 10% | 5% | తీపి ఆహార పదార్థములు | 21% | 18% |
| బియ్యం | 2.5% | 0% | బొగ్గు | 9% | 5% | సబ్బు | 27% | 18% |
| బ్రాండ్ కాని పిండి | 3.5% | 0% | కెచప్ & సాస్‌లు | 12% | 12% | ఆర్ఎస్‌పి జత రూ. 500 పైబడిన పాదరక్షలు | 21% | 18% |
| పెరుగు, లస్సీ, మజ్జిగ | 4% | 0% | ఆవాల సాస్ | 12% | 12% | ఎల్‌పిజి స్టవ్ | 21% | 18% |
| బ్రాండ్ లేని సహజ తేనే | 6% | 0% | టాపింగ్‌లు, స్ప్రెడ్లు & సాస్‌లు (మయోనైస్, సలాడ్ డ్రెస్సింగ్‌లు, మిక్స్‌డ్ మసాలాలు మరియు మిక్స్‌డ్ సీజనింగ్‌లు కాక ఇతరములు) | 12% | 12% | అల్యూమినియం ఫాయిల్స్ | 19% | 18% |
| పిల్లల చిత్రాలు, చిత్ర లేఖనం & రంగుల పుస్తకాలు | 7% | 0% | పళ్ళపొడి | 17% | 12% | స్కూలు బ్యాగ్ | 22% | 18% |
| అల్ట్రా హై టెంపరేజర్ (యుహెచ్‌టి) పాలు | 6% | 5% | ఎల్‌ఇడి | 15% | 12% | ప్రింటర్లు (బహుళ ప్రయోజన ప్రింటర్లు కాక ఇతరములు) | 19% | 18% |
| తేయాకు (ప్రాసెస్ చేయబడని తేయాకులు కాక ఇతరములు) | 6% | 5% | వైద్యవసరాలకై ఎక్స్‌రే ఫిల్మ్‌లు | 23% | 12% | స్టాప్లర్లు | 27% | 18% |
| పాలపిండి | 6% | 5% | రోగ నిర్ధారణ కిట్‌లు మరియు ఏజెంట్‌లు | 16% | 12% | హెల్మెట్ | 20% | 18% |
| పంచదార | 6% | 5% | ఫ్లై యాష్ ఇటుకలు & ఫ్లైయాష్ బ్లాకులు | 16% | 12% | బేబి క్యారేజ్‌లు | 27% | 18% |
| తీపి ఆహార పదార్థములు | 7% | 5% | కుట్టు మిషన్లు | 16% | 12% | ప్లాస్టిక్ టార్పాలిన్ | 19% | 18% |
| వెజిటేబుల్ నూనెలు | 6% | 5% | తల నూనె | 27% | 18% | వెదురు ఫర్నీచరు | 23% | 18% |
| సుగంధ ద్రవ్యాలు | 6% | 5% | టూత్‌పేస్ట్ | 27% | 18% | హెడ్‌గేర్ మరియు భాగాలు | 27% | 18% |
| కిరోసిన్ ప్రెజర్ లాంతరు | 8% | 5% | మినరల్ వాటర్ | 27% | 18% | సిమెంటు | 29% | 18% |

సిఎస్‌టి యొక్క ఖాతా ఆక్ట్రామ్, ఎంట్రీ ట్యాక్సు ఇతరము (2% శాతం కంటే అధికము) కూడా చేర్చబడినట్లయితే జిఎస్‌టికు ముందు పన్ను ఇంకా ఎక్కువ ఉండును.

జిఎస్‌టి - ఒక మంచి సులభ పన్ను

ట్వీట్ చేయండి @askGST_GoI జిఎస్‌టి సంబంధిత ప్రశ్నలకు

జిఎస్‌టి రేట్లు జిఎస్‌టి రేట్లు ఫైండర్ లభించును App Store Google play
జిఎస్‌టి ధరలు యుఆర్‌ఎల్‌లో లభించును

కేంద్ర ఎక్సైజు మరియు సుంకముల మండలి & రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాల కమర్షియల్ పన్నుల విభాగములు
www.cbec.gov.in, www.cbec-gst.gov.in

davp 15502/13/0232/1718


VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com